తెలుగు దిన పత్రిక

http://aksharagalam.com

# అక్షరగళం

నిజం..నిర్భయంగా

హైదరాబాద్ | బుధవారం | 11-02-2026 | సంపుటి-03 | సంచిక-246 | పేజీలు - 08 | వెల:3/–

## ఎన్నికల ప్రాంతాల్లో నేడు సెలవు

### ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవులు

రెండ్రోజుల సెలవులకు తోడు
కలిసి వచ్చిన శని,ఆదివారాలు
ఓటు హక్కు వినయోగించుకునే
వెసులుబాటు
ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు వర్తింపు



**అక్షరగళం, హైదరాబాద్,ఫిబ్రవరి 10:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు వరుస సెలవులు వచ్చాయి. ఎందుకంటే ఈ వారంలో వరుసగా నాలుగు రోజుల పాటు స్కూల్‌లకు సెలవులు ఉండే అవకాశం ఉంది. ఈ సెలవులు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా కేవలం కొన్ని జిల్లాలో మాత్రమే ఉండనున్నాయి. ఎందుకంటే రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు

మిగతా 4లో



## వేములవాడ శివరాత్రి ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం

**అక్షరగళం, హైదరాబాద్,ఫిబ్రవరి 10:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి మహా శివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు. కలసి ఆహ్వాన పత్రిక అందచేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు `2026' ఆహ్వానం అందజేసారు. ఈ రెండు ప్రాంతాల్లో శివరాత్రి ఉత్సవాలు విశేషంగా జరుగుతాయి. అందువల్ల వీటికి హాజరు కావాలని మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ కోరారు.

## అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

చోద్యం చూస్తున్న
సిఎం రేవంత్ రెడ్డి
బాబుకు గురు దక్షిణ
సమర్పిస్తున్నట్లుగా ఉంది
మాజీమంత్రి హరీష్ రావు
తీవ్ర ఆరోపణలు

02






# నేడు తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు

### 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్

భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు
మూడు వేల అదనపు బలగాలతో ఎన్నికల బందోబస్తు
పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్
ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు
డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి
మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో
ఎన్నిక వాయిదా


**అక్షరగళం, హైదరాబాద్,ఫిబ్రవరి 10:** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్

మిగతా 2లో

## నేటినుంచి ఏపి బడ్జెట్ సమావేశాలు

అధికారులతో స్పీకర్
అయ్యన్న సమీక్ష
14 బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న
ఆర్థికమంత్రి

02



## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్
తదితర పార్టీలు
అవిశ్వాస తీర్మనంపై చర్చకు
ఒకరోజు కేటాయింపు
చర్చ రోజు 50మంది మద్దతు
ఉండాల్సిందే

02

## తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష



నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే...
సొమ్ములు మావి... గొప్పలు మీవా.?
ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు
అది తెలంగాణ ప్రజల సొమ్ము
తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం

**అక్షరగళం, హైదరాబాద్,ఫిబ్రవరి 10:** కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల

మిగతా 2లో



## కొండాపూర్‌లో జంగామోని కుంటకు మోక్షం

మట్టి నింపి ఆక్రమించిన
భూమి స్వాధీనం
హైడ్రా చర్యలతో స్థానికుల హర్షం

**అక్షరగళం, హైదరాబాద్,ఫిబ్రవరి 10:** హైదరాబాద్ కొండాపూర్ ప్రాంతంలో ఉన్న జంగంకుంట ఆక్రమణలపై హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. సుమారు రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడుతూ.. అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టింది. శేరిలింగం పల్లి మున్సిపల్ కార్యాలయం

మిగతా 2లో

## మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత



ఎన్నికల సంఘం
విచారణ జరపాలి
రేవంత్ రెండేళ్లుగా ఏమీ
చేయకుండా తనపై విమర్శలా
మండిపడ్డ కేంద్రమంత్రి
కిషన్ రెడ్డి

**అక్షరగళం, న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10:** మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని

మిగతా 2లో

## బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు

### యువత తీరుపై సజ్జన్నార్ హెచ్చరికలు



**అక్షరగళం, హైదరాబాద్,ఫిబ్రవరి 10:** బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు చేస్తున్న యువతకు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. నగరంలో యువకులు బైక్‌పై చేస్తున్న ప్రమాదకర విన్యాసాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో సీపీ సజ్జన్నార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. వాహనాలను బాధ్యతాయుతంగా నడపాలని

మిగతా 4లో

## సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

హరీష్, రేవంత్ మధ్య ఉన్న
బంధం ఏమిటో
మరోమారు విమర్శలు
గుప్పించిన కవిత



**హైదరాబాద్,ఫిబ్రవరి 10:** కేవలం సిద్ధిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం ఏమిటని, హరీష్ రావు, సిఎం రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

మిగతా 4లో

# బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్

తిరుపతి మీదుగా వెళ్లేలా ప్లాన్ చేయండి
కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు
చంద్రబాబు వినతి
అమరావతికి చట్టబద్ధతపై
అమిత్‌షాతో చర్చ
నిధుల విడుదల కోసం
నిర్మలా సీతారమన్‌తో భేటీ



**అక్షరగళం, న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10:** బెంగళూరు `చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దిల్లీ పర్యటనలో భాగంగా

మిగతా 2లో



## అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ

మన వ్యవసాయాన్ని
ముంచేయడం ఖాయం
వస్త్ర పరిశ్రకు కూడా
కోలుకోలేని నష్టం
ఎక్స్ వేదికగా మల్లిఖార్జున
ఖర్గే విమర్శలు

02

# అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా



**హైదరాబాద్,ఫిబ్రవరి10:** కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని..సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆరఎంబీకి రాసిన లేఖ ఇది. దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని హరీష్ రావు ప్రశ్నించారు. 28 జనవరి నాడు తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆరఎంబీకి లేఖ రాసింది.వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్‌సీ రాసిన లేఖలో ఉంది. 28న లేఖ రాసిండు, 31న ఈఎన్‌సీ రిటైర్ అయ్యారు.ఈఎన్‌సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు.లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్‌సీ పోస్టు నింపలేదు.వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది.బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు.వాటా కుదరలేదా..? మాట కుదరలేదా..? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు. తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు, హక్కులు కాపాడాల్సిన కేఆరఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆరఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆరఎంబీని ఎందుకు నిలదీయరన్నారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:** భారత్ అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, రైతులు, పశువులు, వస్త్ర రంగాన్ని బలహీనపరుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని ఆయన ప్రజా సంబంధాల ద్రోహంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 9న విడుదలైన వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ఫిబ్రవరి 6న భారత్` అమెరికా సంయుక్త ప్రకటనలో చేర్చని షరతులను వెల్లడించిందని ఖర్గే ఎత్తిచూపారు. రష్యా చమురు నిలిపివేయడానికి భారత్ నిబద్ధతను ప్రదర్శించడం వల్లే అదనంగా 25 శాతం సుంకాల్ని తొలగించినట్లు అమెరికా ప్రకటన పేర్కొంది. ఇది భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కేంద్రాన్ని అడిగినప్పుడు రష్యా చమురును నిలిపివేస్తున్నట్లు తమకు చెప్పలేదని ఖర్గే అన్నారు. అయితే ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా ట్వీట్ ద్వారా ప్రకటించాడు. రష్యన్ ఫెడరేషన్ చమురు కొనుగోలును నిలిపివేయడానికి భారతదేశ నిబద్ధతను అదనపు 25 శాతం సుంకాన్ని తొలగించడానికి ఒక షరతుగా జాబితా చేసినట్లు వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ స్పష్టంగా చెప్పింది. దీన్నిబట్టి చూస్తే భారతదేశ సార్వభౌమత్వాన్ని హరించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరించింది ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఒప్పందం వల్ల భారతదేశ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. పప్పుధాన్యాలు, జన్యుపరంగా మార్పు చేసిన (జిఎం) ఫీడ్, ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు) అంటే మొక్కజొన్న, సోయాబీన్స్.. ఇక పశుగ్రాసం కోసం ఎర్రజొన్నలను కూడా అమెరికా నుంచి దిగుమతి చేసుకునేటట్లు సైలెంట్‌గా ఇందులో చేర్చారని ఖర్గే ఆరోపించారు. దీని ఫలితం రెండు కోట్ల రైతులు, పశువుల పెంపకందారులు నష్టోపోవచ్చని ఖర్గే హెచ్చరించారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా.. ఒక ప్రభుత్వం మన వ్యవసాయాన్ని విదేశీ వస్తువులకు తలుపులు పూర్తిగా తెరిచింది. ఈ ఒప్పందంలో అదనపు ఉత్పత్తులు అంటే.. అర్థం ఇదే. ఈ విషయం మనకు తెలుసు. ఫిబ్రవరి 9న కొత్తగా విడుదల చేసిన వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌లో 'పల్స' అనే పదాన్ని సైలెంట్‌గా జోడించింది. అయితే ఫిబ్రవరి 6, 2026న జారీ చేసిన భారత్ ? అమెరికా సంయుక్త ప్రకటనలో ఇవి లేవు. మరోవైపు బంగ్లాదేశ్ అమెరికా పత్తి దిగుమతులకి సున్నా శాతమే పన్నులు విధించగా.. భారత్ 18 శాతం పన్నులు విధించడాన్ని ఖర్గే విమర్శించారు. 18 శాతం పన్నులు విధించడాన్న పెద్ద విజయంగా మోడీ ప్రభుత్వం చెప్పుకుంటోందని ఖర్గే ఆరోపించారు. అమెరికా భారత రైతుల కంటే బంగ్లాదేశ్‌ను ప్రోత్సహించి.. తన సొంత లాభాలను కాపాడుకుంది. తిరుపూర్, సూరత్‌వంటి వస్త్ర కేంద్రాలు 18 శాతం పన్నుల పరిధిలోకి రావడంతో భారతీయ వస్త్ర రంగానికి డబుల్ దెబ్బ తగిలింది. జాతీయ ప్రయోజనాలను, ఎగుమతి ఇంజిన్‌ను త్యాగం చేసే ప్రజా సంబంధాల ద్రోహమా అని ఖర్గే ఎక్స్ పోస్టులో ప్రభుత్వాన్ని విమర్శించారు.

# బెంగళూరుచెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్

(మొదటిపేజీ తరువాత)

అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల పూర్తి, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం కోరారు. తాడిపత్రి నుంచి ముంబయి జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలన్నారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఉత్తర` దక్షిణ భారత్‌లను కలిపేలా ఇటార్సీ` విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్ పూర్` చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సహా ఆదివాసీ ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని కోరారు. విశాఖ`విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ`కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి`చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. హైదరాబాద్` శ్రీశైలం` మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని, తిరుపతి మీదుగా విజయవాడ` బెంగుళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వివిధ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీ నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**అమరావతికి చట్టబద్దతపై అమిత్‌షాతో చర్చ**

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టా బడ్జెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్‌షాను సీఎం కోరినట్లు సమాచారం. దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని అంశాలపైనా కేంద్ర హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. సీఎం వెంట రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.

# నేడు తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాత)

జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంతకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై





ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

**మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. 4,318 మందిని బైండోవర్ చేశాం. 398 నాన్ `బెయిలబుల్ వారెంట్లు జారీ చేశాం. 4 రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 55 చెక్‌పోస్టులు ఉన్నాయి. 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేశాం. ఇప్పటివరకు రూ.3.09 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు చేశామని అన్నారు. మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మహాదేవప్ప ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసింది. అయితే విచారణలో వివరాలు తెలుస్తాయని అన్నారు. హైదరాబాద్ ఎఫఎసఎల్ ప్రమాదం ఎలా జరిగిందనేది విచారణ చేస్తున్నాం. ఏసీబీ కేసు 2015లో ఉన్న ఆధారాలు కోర్టుకు ఇచ్చాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా అన్నీ పరిశీలించి నివేదికలు ఇచ్చాం. సాంకేతిక నిపుణులతో డేటాను రిట్రీవ్ చేస్తున్నాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయనే అనుమానాల నేపథ్యంలో, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పందించారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం, కేసుల విచారణ ఏ దశలో ఉందనే విషయాలపై ఆయన స్పష్టతనిచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో ఎఫఎసఎల్ లోని సర్వర్ రూమ్‌లు పూర్తిగా కాలిపోయాయని డీజీపీ వెల్లడించారు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ సర్వర్లకు ఎటువంటి బ్యాకప్ వ్యవస్థ అందుబాటులో లేదు. 'సర్వర్ రూమ్ పూర్తిగా దగ్ధమైంది. డేటా బ్యాకప్ లేకపోవడం వల్ల కొంత సమాచారం కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే, ప్రస్తుతం సాంకేతిక నిపుణుల బృందం రంగంలోకి దిగి, కాలిపోయిన సర్వర్ల నుండి డేటాను తిరిగి వెలికితీసే ప్రయత్నాలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కొన్ని కీలక కేసుల ఆధారాలు మాయమయ్యాయనే ప్రచారాన్ని డీజీపీ కొట్టిపారేశారు. ముఖ్యంగా 2015 నాటి ఏసీబీ కేసుల ఓటుకు నోటు వంటివి గురించి ప్రస్తావిస్తూ, ఆ కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను తాము 2021లోనే కోర్టుకు సమర్పించామని స్పష్టం చేశారు. అందువల్ల ఇప్పుడు జరిగిన ప్రమాదానికి, ఆనాటి కేసుల ఆధారాలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా ఆయన స్పందించారు. ఈ కేసులో కావాల్సిన అన్ని అంశాలను ఇప్పటికే నిశితంగా పరిశీలించామని, దానికి సంబంధించిన నివేదికలను ఇప్పటికే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు.

# స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసులు అందజేశారు. అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాసం నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్ `చైనా ఉద్రిక్తతలకు సంబంధించి ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ తీరుపై ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి పూనుకుంది. సాధారణంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆ ప్రకారం బ్జడెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బ్జడెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13న ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.




**అవిశ్వాస తీర్మనంపై చర్చకు ఒకరోజు కేటాయింపు**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షం సిద్ధమైంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రసంగానికి అనుమతించనందుకు, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా స్పీకర్‌పై ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైంది. మరి ఈ అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నియమనిబంధనలు ఇలావున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సి) కింద లోక్‌సభ స్పీకర్ లేదా డిప్యూటీ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టొచ్చు. ఈ తీర్మానాన్ని సభ ఆమోదిస్తే స్పీకర్, లేదా డిప్యూటీ స్పీకర్ తమ పదవిని కోల్పోతారు. ఈ తీర్మానానికి సంబంధించి కనీసం 14రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. లోక్‌సభ కార్యకలాపాల నిబంధనల ప్రకారం, లోక్‌సభ ఎంపీ ఎవరైనా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టొచ్చు. ఇందుకోసం లిఖిత పూర్వకంగా లోక్‌సభ సెక్రెటరీ జనరల్‌కు ముందస్తు నోటీసు ఇవ్వాలి. ఆ తరువాత సభలో నిర్వహించాల్సిన కార్యకలాపాల జాబితాలో ఈ తీర్మానాన్ని చేరుస్తారు. దీనిపై చర్చకు ఒక తేదీని కేటాయిస్తారు. ప్రస్తుతం ఈ తేదీని డిప్యూటీ స్పీకర్ నిర్ణయించనున్నారు. ఇక నిర్ణీత తేదీన లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశ పెడతారు. ఆ సమయంలో సభలో ఉన్న కనీసం 50 మంది ఎంపీలు తీర్మానికి మద్దతు తెలిపితేనే ఓటింగ్‌కు మార్గం సుగమం అవుతుంది. లేకపోతే ఆదిలోనే ఇది వీగిపోతుంది. తీర్మానాన్ని సభ ఓటింగ్‌కు స్వీకరించాక ఎంపీలు మూజువాణీ ఓటు ద్వారా లేదా ఇతర ప్రత్యామ్నాయ ఓటింగ్ విధానాల్లో తమ అభిప్రాయాన్ని తెలియజేస్తారు. ప్రతిపక్షాల తీర్మానం కొన్ని నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే డిప్యూటీ స్పీకర్ దాన్ని స్వీకరిస్తారు. అంటే ఎలాంటి సాంకేతిక, ఇతరత్రా లోపాలు ఉండకూడదు. తీర్మానంలో ప్రతిపక్షాలు పేర్కొన్న ఆరోపణలు స్పష్టంగా ఉండాలి. సభ్యుల వాదనలు, అభిప్రాయాలు, అన్వయాలు, అవమానకరంగా ఉండే వ్యాఖ్యలకు అవిశ్వాస తీర్మానంలో చోటు ఉండదు. ఇందుకు అనుగుణంగా ఉన్న తీర్మానాన్నే డిప్యూటీ స్పీకర్ స్వీకరిస్తారు. ఇక ఓటింగ్ రోజున సభలో ఉన్న మెజారిటీ ఎంపీలు అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటువేస్తేనే ప్రతిపక్షాల లక్ష్యం నెరవేరుతుంది. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమికి 293 ఎంపీల మద్దతు ఉంది. ప్రతిపక్ష ఐఎన్‌డీఐఏ కూటమిలో 238 ఎంపీలే ఉన్నారు. దీంతో, అవిశ్వాస తీర్మానంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# నేటినుంచి ఏపి బడ్జెట్ సమావేశాలు

**అమరావతి,ఫిబ్రవరి10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11న బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10: 30కి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించనున్నారు. సుమారు గంట సేపు స్పీచ్ ఉండే అవకాశం ఉంది. తరవాత 11: 30 గంటలకి బీఏసీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి ప్రధానంగా చర్చిస్తారు. 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఇక, ఈ నెల 14వ తేదీన 2026`27కి సంబంధించిన బ్జడెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టనున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వరుస సమావేశాలు నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించే ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలపై స్పీకర్ అయ్యన్న సమీక్ష చేశారు. సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సభ్యుల ప్రశ్నలు, వాటికి సమాధానాలపై సమీక్షించారు. డీజీపీ సహా పోలీస్ ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్న కీలక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలకు కల్పించే భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

# మహాదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

(మొదటిపేజీ తరువాత)

కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ..



మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆరఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆరఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.

# కొండాపూర్‌లో జంగమోని కుంటకు మోక్షం

(మొదటిపేజీ తరువాత)

మదీనగూడ మార్గంలో జంగమోనికుంటకు సంబంధించిన 4 ఎకరాల భూమిని కబ్జాదారులు ఆక్రమించారు. సర్వే నెంబర్ 134 పరిధిలో ఉన్న జంగమోనికుంటను పూర్తిగా మాయం చేస్తూ.. ఆక్రమణదారులు మట్టితో నింపి చదును చేసినట్లు అధికారులు గుర్తించారు. జంగమోనికుంట చెరువును నాశనం చేసి భూమిని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి సిద్ధం చేసినట్లు హైడ్రా గుర్తించింది. ఈ అక్రమాలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులు కబ్జాదారులపై కేసులు నమోదు చేశారు. హైడ్రా బృందం రెవెన్యూ అధికారులతో కలిసి జంగమోనికుంట వద్ద జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి, భూమి స్థితిగతులను పూర్తిగా పరిశీలించింది. అక్రమ కబ్జాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసుల సహకారంతో చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను హైడ్రా సిబ్బంది ప్రారంభించింది. భవిష్యత్తులో మళ్లీ ఎలాంటి ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, జల వనరులను రక్షించడమే లక్ష్యంగా హైడ్రాపై ప్రజల నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

(మొదటిపేజీ తరువాత)

ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. 2018`19 నుంచి 2022`23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారిందని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు. డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024`25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ' అని మంత్రి వివరించారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని తుమ్మల నాగేశ్వర రావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్ధేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రిగారు స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బ్జడెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బ్జడెట్ లు ఇక మానుకోని, ఫెడరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే వికసిత్ భారత్ ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.




# రైతుకు భరోసానివ్వని బడ్జెట్

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ చాలా రోజుల క్రితమే 'వ్యవసాయం, రైతాంగ సంక్షేమ' మంత్రిత్వ శాఖ అనే పేరు పెట్టుకొంది. కానీ సంక్షేమం అన్నది మారిన పేరులో తప్ప క్షేత్ర స్థాయిలో కనబడటం లేదు. 2026 –27 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌ను చూసినప్పుడు అతి కీలకమైన వ్యవసాయ రంగం క్రమంగా తన ప్రాధా న్యాన్ని కోల్పోయిందన్న బాధ కలగక మానదు. బడ్జెట్‌కు ముందురోజు విడుదలైన ఆర్థిక సర్వే, వ్యవసాయ రంగ దుఃస్థితిని తేటతెల్లం చేసింది. మొత్తం జీడీపీ (దేశ స్థూలోత్పత్తి) 7.4 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. కానీ, వ్యవసాయ రంగ వృద్ధిరేటు 4.6 నుంచి 3.1 శాతానికి తగ్గుతుందని తేల్చారు. సాధారణంగా వృద్ధిరేటు మందగిస్తుందని తెలిసినప్పుడు దానిని పైకి లాగే చర్యలు తీసుకోవడం సహజం. ఆశ్చర్యంగా, తాజా బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు కలిపి మొత్తం రూ. 1.62 లక్షల కోట్లు కేటాయించారు. సవరించిన అంచనాల (2025–26 ఆర్థిక సంవత్సరంలో) కంటే ఇది 5.3 శాతం మాత్రమే ఎక్కువ. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకొంటే, ఈ పెరుగుదల నామమాత్రం.

వ్యవసాయ రంగ ఉపరితల ముఖచిత్రాన్ని చూస్తే, గొప్ప గానే ఉన్నట్టు కనిపిస్తుంది. 2024–25లో 35.7 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు పండాయి. ఈ మొత్తం 145 కోట్ల జనాభాకు సరిపోవడమే గాక, ఎగుమతులు చేయడానికి ఆస్కారం ఉంది. పాడి, పండ్లు, కూరగాయలు, మత్స్య సంపదపై రాబడి సంతృప్తిగానే ఉంది. మరి సమస్యేమిటి? ఆర్థిక సర్వే వెల్లడించిన సమాచారం ప్రకారం – తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాలు, సోయాబీన్, మొక్కజొన్న వంటి పంటల ఉత్పాదకత, ఉత్పత్తి గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయ స్థాయితో పోల్చుకుంటే మనం అట్టడుగున ఉన్నాం. దానివల్ల పంటలు గిట్టుబాటు కావడం లేదు. వారసత్వంగా సంక్రమి స్తున్న మార్కెటింగ్ సౌకర్యాల లేమి, ఇన్‌పుట్స్ వ్యయం గణనీ యంగా పెరగడం, చీడపీడలు, అకాల వర్షా లు, వర్షా భావం మొదలైనవి వెంటాడుతూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం 'మన కర్తవ్యం' అని బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్... ఉత్పాదకత పెంపుదలకు అవసరమైన 'వ్యవసాయ పరిశోధన, విద్య'కు గతేడాది కేటాయించిన రూ.10,281 కోట్ల నిధులను ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.9,967 కోట్లకు తగ్గించి వేయడం ఓ వైచిత్రి. వ్యవసాయ రంగంలో పరిశోధన, విద్యకు చాలా దేశాలు తమ వ్యవసాయ బడ్జెట్‌లో 1 శాతం నిధులు కేటాయిస్తున్నాయి. దీన్ని స్థిరమైన ఉత్పాదకత వృద్ధికి సంబంధించి బెంచ్‌మార్క్‌గా పేర్కొంటారు. కానీ మనం మాత్రం ఇందుకు 0.5 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నాం. వ్యవసాయ పరిశోధనలపై పెట్టే ప్రతి రూపాయీ అదనపు రాబడిని తెచ్చి పెడుతుందని శాస్త్రజ్ఞులు రుజువు చేసినా, మన ప్రభుత్వాలు ఎందుకనో వినవు, కనవు.

పశు సంవర్ధక, పాడి, మత్స్య పరిశ్రమలకు మేలు చేకూర్చేందుకు ఇంతకు ముందుకంటే ఈ రంగాలకు దాదాపు 27 శాతం నిధులు కేటాయించడం ఒక్కటే సానుకూల అంశం. ఈ రంగాల ద్వారా రాబడి ఆకర్షణీయంగా ఉంది. ముఖ్యంగా తీరప్రాంత రాష్ట్రాలకు మత్స్య సంపదపై వచ్చే ఆదాయాన్ని వ్యవసాయంలో కలిపేసి... వ్యవసాయ రంగంలో తమ అభివృద్ధి 10 నుంచి 15 శాతంగా ఉన్నట్లు మసిపూసి మారేడుకాయ చేసిన చందంగా చెప్పుకొంటున్నారు.

దేశీయ రైతాంగానికి మరో పెను సవాలు పెరగనున్న వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు. అమెరికాకు చేసే ఎగుమతులపై తాజాగా ట్రంప్ 18 శాతం మాత్రమే సుంకాలు విధిస్తామని ఓ చల్లని కబురు చెప్పిన మాట నిజమే. కానీ, అమెరికా నుంచి వచ్చే ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులతో సహా అన్నింటిపై భారత్ ఎటువంటి సుంకాలూ విధించబోదని ట్రంప్ పేర్కొనడం పిడుగులాంటి వార్తే! ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతో సహా పలు రాష్ట్రాలు ఆయిల్ పామ్ దిగుమతులపై సుంకం పెంచడం ద్వారా ఇక్కడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. నూనెగింజల దిగుమతులపై సుంకం విధించకుంటే దేశీయ నూనెగింజల రైతులు మునిగిపోతారు. కానీ, బడ్జెట్‌లో అటువంటి ప్రతిపాదనలేమీ చేయలేదు. దేశీయ వ్యవసాయ ఉత్పత్తులకు ప్రోత్సాహం ఇవ్వకుండా దిగుమతులను ఎందుకు అనుమతిస్తున్నారు? అమెరికా ఉత్పత్తుల దిగుమతు లపై పూర్తిగా సుంకం ఎత్తివేస్తే... భారత రైతాంగం ఇకపై కొన్ని రకాల పంటల సాగును శాశ్వతంగా మానుకోవాల్సిందే. ఇక, తెలంగాణలో ఏర్పాటు చేస్తామన్న పసుపు బోర్డుకు నిధులు కేటాయించలేదు. లక్షలాది మంది పసుపు రైతులు ఎదురుచూస్తున్న డెడికేటెడ్ ఫండ్స్ గురించి స్పష్టమైన ప్రకటన చేయలేదు. కొబ్బరి బోర్డును ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందో తెలియదు. ఎరువుల సబ్సిడీ మొత్తాన్ని 1.7 లక్షల కోట్లకు తగ్గించారు. గతేడాది ఇది 1.86 లక్షల కోట్లు. సబ్సిడీలు అధికంగా ఇవ్వాల్సి వస్తుందని ఎరువుల లభ్యతను కావాలనే కేంద్రం తగ్గించేసిందనే అనుమానాలు కలుగుతున్నాయి.

కనీస మద్దతు ధరకు చట్టబద్ధత ఏదీ? అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించే అంశంలో చట్టబద్ధత కల్పించాలని ఎంతో కాలంగా రైతు సంఘాలు కోరుతున్నాయి. దాన్ని పెడచెవిన పెట్టారు. ధరల స్థిరీకరణ, మార్కెట్ సంస్కరణలపైన కూడా స్పష్టమైన దిశానిర్దేశం కొరవడింది. వ్యవసాయ పనిముట్లపై ఇంకా అధికశాతం జీఎస్టీ కొనసాగుతూనే ఉంది. కాఫీ గింజల్ని ప్రాసెస్ చేసే పరికరాల పైన కూడా కస్టమ్స్ డ్యూటీని మినహాయించాలన్న కాఫీ గింజల ఉత్పత్తిదారుల డిమాండ్‌ను పట్టించుకోలేదు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని గత రెండు, మూడేళ్లుగా చెబుతూనే ఉన్నా... దానిని అమలు చేస్తున్న రైతాంగానికి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదు.

సంప్రదాయంగా వరి పండించే తెలుగు రాష్ట్రాల రైతాంగాన్ని కొబ్బరి, జీడి, చందనం వంటి పంటలకు మళ్లమని చెప్పడం వరకు బాగానే ఉంది. కానీ, ప్రభుత్వాల పరంగా ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఎక్కడ? భవిష్యత్తులో వరి, గోధుమ వేసినట్లయితే నష్టపోతారని ఆర్థిక సర్వేలో చెప్పారు. వరి పండించే చిన్న సన్నకారు రైతాంగానికి తగిన అవగాహనతో పాటు నిర్దిష్టమైన ప్రోత్సాహకాలు అందిస్తేనే ఫలితం ఉంటుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను ఉపయోగించుకోవడానికి 'భారత్ విస్తార్' పథకం ద్వారా రైతులకు వారి భాషలోనే సలహాలు, సూచనలు అందించాలన్న చొరవను స్వాగతించాల్సిందే. కానీ ముందుగా మౌలికమైన మార్పులు తేవడానికీ, ముఖ్యంగా పంటల మార్పిడికి రైతాంగాన్ని సన్నద్ధం చేయడానికీ అవసరమైన నిర్దిష్టమైన కార్యాచరణ ఉండాలి.

# పుర పోరులో విలక్షణ ప్రజా తీర్పునివ్వాలి




తెలంగాణలో పురపాలక ఎన్నికల పోలింగ్ రేపు జరగనున్నది. ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో మొత్తం 52 లక్షల మంది ఓటర్లు గల ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకం కానున్నాయి. పట్టణాలు, నగరాల్లో క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులను ఎన్నుకునేవే అయినా రాష్ట్రంలో, కేంద్రంలోని పాలకపార్టీలకు బలమైన సందేశాన్ని ఇవ్వబోతున్నాయని స్పష్టమవుతున్నది.

గత డిసెంబర్‌లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు కోటిన్నర మంది ఓటర్లు తమ విలక్షణ తీర్పు చెప్పారు. అధికార పార్టీకి విపక్షాల కంటే తక్కువ శాతం ఓట్లు వచ్చాయి. ప్రజావ్యతిరేకత దృష్ట్యా రెండేండ్లపాటు జాప్యం చేసి చివరికి భయభయంగానే ఎన్నికలకు వెళ్లిన కాంగ్రెస్ పెద్దలకు ప్రజలు ముచ్చెమటలు పట్టించారు. ఎన్నికల ప్రచారానికి సీఎం దిగినా ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఆలోచనను మానుకొని పురపాలక ఎన్నికలకు ప్రభుత్వం పూనుకున్నది. వీటి ఫలితాలపైనా కాంగ్రెస్‌లో ఆందోళన నెలకొన్నది. రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రచారం చేశారు.


నగరాలు, పట్టణాలపై నిర్లక్ష్యం: కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో పల్లెలతోపాటు పట్టణాలు, నగరాలు కూడా ప్రగతికి నోచుకోలేదు. ఎన్నికల నిర్వహణలో జాప్యం వల్ల కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. అమృత్, స్మార్ట్‌సిటీ పథకాలు కొండెక్కాయి. ఏ నగరం, పట్టణం చూసినా సమస్యలు తాండవిస్తున్నాయి. ప్రధానంగా తాగునీరు ప్రజలకు సరిగా అందడం లేదు. కొత్త రోడ్ల నిర్మాణం నిలిచిపోయింది. రోడ్లు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఎక్కడ చూసినా గుంతలు, గోతులే కనిపిస్తున్నాయి. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నది. మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తున్నది. ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. వీధి దీపాలు వెలుగక కారుచీకట్లు అలుముకుంటున్నాయి. బస్‌స్టేషన్లు, బస్‌స్టాండ్లు అధ్వానంగా మారాయి. చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. పార్కుల నిర్వహణ గాలికి వదిలేశారు. కాలుష్యం కోరలు చాచింది. వానలు, వరదలు వస్తే నగరాలు, పట్టణాలు చెరువుల్లా మారుతున్నాయి. బస్తీల పేదలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. హైడ్రాతో పేదల గుడిసెల తొలగింపు కార్యక్రమం చేపట్టింది. కొత్త రేషన్‌కార్డులు అర్హులందరికీ అందడంలేదు.పట్టణ పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టించిన రెండు లక్షల డబుల్ బెడ్‌రూమ్‌లు సిద్ధంగా ఉన్నా కేసీఆర్‌కు పేరు వస్తుందనే కారణంతో వాటిని పేదలకు ఇవ్వకుండా రేవంత్ సర్కార్ తాళాలు వేసింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులేమీ విడుదల కాలేదు. కేంద్ర ప్రభుత్వం మొండిచేయి చూపింది. రెండేండ్లలో నగరాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు స్తంభించిపోయాయి. శాస్త్రీయత లేకుండా నగరపాలక సంస్థల విస్తరణ, శివారు గ్రామాల విలీనం చేపట్టింది. హైదరాబాద్ మహానగరంలో బీఆర్‌ఎస్ బలంగా ఉండడం, అత్యధిక శాతం ఎమ్మెల్యేలు ఆ పార్టీ వారే కావడంతో నగరం స్వరూపాన్ని దెబ్బతీసేందుకు రేవంత్ ప్రభుత్వం పూనుకున్నది. నిర్దిష్ట ప్రణాళిక లేకపోవడం, కార్యాచరణ లోపించడం వల్ల దీనిపై తీవ్ర గందరగోళం నెలకొన్నది. మహానగర విస్తరణ అంటూ గ్రామాలను కలిపేయడం వల్ల ఉపాధి హామీ వంటి గ్రామీణాభివృద్ధి పథకాలు నిలిచిపోయే పరిస్థితిని పాలక ప్రభుత్వం తీసుకువచ్చింది.

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి పంథా: కేసీఆర్ ప్రభుత్వం పట్టణాలు, నగరాల అభివృద్ధికి పెద్దపీట వేసింది. హైదరాబాద్ మహానగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది విశ్వనగర ఖ్యాతి పొందింది. ఇతర నగరాలు, పట్టణాల్లో మంచినీటి సరఫరాను మెరుగుపర్చింది. పారిశుద్ధ్య సేవలకు ప్రాధాన్యమిచ్చింది. 'పారిశుద్ధ్య కార్మికులకు సలాం' అంటూ వారికి వేతనాల పెంపుతోపాటు సంక్షేమానికి చర్యలు తీసుకున్నది. మెట్రో రైలు సేవలు ప్రారంభమయ్యాయి. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం పెద్దఎత్తున సాగింది. రహదారులు మెరుగుపడ్డాయి. బస్తీలు ప్రగతి బాట పట్టాయి. బస్తీ ప్రజల కోసం కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించారు. మురికివాడల్లో పేదలకు ఇంటిపన్ను, నల్లా పన్నును మినహాయించారు. హరితహారం కింద మొక్కల పెంపకం పెద్దఎత్తున చేపట్టగా నగరాలు, పట్టణాల్లో పచ్చదనం పెరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అంతా తలకిందులైంది. హైదరాబాద్ మహానగరంతో పాటు ఇతర నగరాల్లో కొత్తగా ఒక్క ఫ్లైఓవర్ గాని, అండర్ పాస్ గాని నిర్మాణం చేపట్టలేదు. కొత్తగా ఇంటి, నల్లా బిల్లుల పెంపునకు రంగం సిద్ధం చేసింది. మున్సిపల్ ఎన్నికలు పూర్తి కాగానే అది అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నది. మెట్రో రైల్ రెండో దశకు సరైన కార్యాచరణ లేదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన పలు పనులకు కాంగ్రెస్ పాలకులు ప్రారంభోత్సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజల బాధలను సీఎం, మంత్రులు, కాంగ్రెస్ నేతలు వినడంలేదు. తిట్లతోనే ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు ఏం చేశారో, ఏం చేస్తారో చెప్పుకోవడంలో విఫలమవుతున్నారు.

వైఫల్యాల ఘోష: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణను అన్నివిధాలుగా చిన్నచూపు చూస్తున్నది. ఇటీవల బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించింది శూన్యం. కొత్తగా నిధుల కేటాయింపులు, పథకాలు లేవు. హైదరాబాద్‌లో మెట్రో రైలు విస్తరణకు నిధులు ఇవ్వలేదు. హైదరాబాద్ నుంచి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ తదితర నగరాలకు ప్రత్యేక రైళ్లు అవసరమైనా వాటిని పట్టించుకోవడం లేదు. ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణం లాంటి కీలక ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం గాలికి వదిలేసింది.

గుణపాఠం తప్పదు: కాంగ్రెస్ రెండేండ్ల పాలన ఆ పార్టీ దుస్థితిని తేటతెల్లం చేస్తున్నది. బీజేపీ కూడా తెలంగాణపై కక్ష గట్టినట్లు వ్యవహరిస్తున్నది. ఈ నేపథ్యంలో గత డిసెంబర్‌లో జరిగిన పంచాయతీ ఎన్నికలు ఆ రెండు పార్టీలపై వ్యతిరేకతను చాటాయి. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు కూడా ఆ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పడం ఖాయం. ఈ ఎన్నికల ఫలితాలు 'మా అభిప్రాయాలు, మనోభావాలు ఇవి... ఇకనైనా మారండి' అంటూ పాలకులను మేల్కొలిపేదిగా, ప్రజాచైతన్యానికి ప్రతీకగా నిలువాలి. ఓటును బ్రహ్మాస్త్రంగా ప్రయోగించినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ప్రజలు నిరూపించాలి.

# అసమానతలను రాజేయనున్న ఏఐ




దావోస్‌లో ఇటీవల జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో చర్చించిన ప్రాథమికాంశాలలో 'కృత్రిమ మేధ (ఏఐ)- దాని ప్రభావం' కూడా ఉంది. ఏఐని ఆశ్రయించక తప్పని ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరైనా దాన్ని అనుసరించడంలో మందగమనంతో సాగవచ్చు నేమోకానీ, ఏదో ఒకనాడు దాన్ని అక్కున చేర్చుకోక తప్పదు. ఏఐని ఆశ్రయించడం వల్ల కొన్ని ప్రయోజనాలున్నాయి; అదే సమయంలో... అటు కంపెనీలు, ఇటు ప్రభుత్వాలలో కొన్ని ఆందో ళన లున్నాయి. ఆర్థికవేత్తలలో ఫోరమ్ ఈ అంశంపై నిర్వహించిన సర్వే కొన్ని ఆసక్తికరమైన ఫలితాలను వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న ఉద్యోగాల్లో కొన్నింటి స్థానాన్ని ఏఐ ఆక్రమిస్తుందని దాదాపు 54 శాతం మంది అంగీకరించారు. కంపెనీలు ఏఐని ఎక్కువ వినియోగించు కుంటే లాభాల మార్జిన్లు పెరుగుతాయని సుమారు 45 శాతం మంది నమ్ముతున్నారు. అంటే, కంపెనీల సామర్థ్యం పెరుగుతుందని భావిస్తున్నారు. జనాభాలోని కొన్ని వర్గాలకు వ్యతిరేకంగా ఇది వివక్షకు దారితీయవచ్చని 21 శాతం మంది భయాలు వ్యక్త పరిచారు. వివిధ రంగాల పరిశ్రమల సామర్థ్యం ఏఐతో మెరుగుపడుతుందని మన దేశంలోనూ దాదాపుగా ఏకాభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏఐని ఎక్కువ వినియోగించుకోవడం వల్ల అన్ని కంపెనీల్లో కస్టమర్ సర్వీస్ విభాగం సేవలు మెరుగుపడతాయి. ఆ విభాగం చాట్ బాట్‌స్‌ను సృష్టించుకోవడం వల్ల వినియోగదారులు ఎదుర్కొంటున్న చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. సామర్థ్యాన్ని పెంచుకునేందుకు దాదాపు అన్ని సేవా రంగాల పరిశ్రమలూ అటువంటి సాధనాలను ఉపయోగించుకోవడం ప్రారంభించాయి. కస్టమర్లకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు రిటైల్ కస్టమర్లతో ప్రమేయమున్న అన్ని వ్యాపార సంస్థలూ ఏఐని ఆశ్రయించక తప్పదు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసులు, బీమా రంగంలో రుణ యోగ్యతను మదింపు చేసేందుకు ఏఐని వినియోగిస్తున్నారు. రుణం కోరుతున్న కంపెనీకి చెందిన మొత్తం సమాచారాన్ని ఏఐ సమీకరించి, తిరిగి చెల్లించగల సామర్థ్యంపై అంచనాలు అందివ్వగలదు. కలన గణితాలను ఆధారం చేసుకుని, ఏ మేరకు రుణం మంజూరు చేయవచ్చునో, ఎంత వడ్డీ వసూలు చేయవచ్చునో తెలుపుతుంది. ముందే నిర్ణయించిన సూచికలను ఆధారం చేసుకుని ఆ కంపెనీ ఎగవేయడానికి ఏమైనా అవకాశం ఉందా అని కూడా చెప్పగలుగు తుంది. ఏఐ వినియోగం వల్ల మోసాన్ని కనిపెట్టడం తేలిక. ఫలితంగా, ఆ రంగానికి ఎంతో మేలు చేసినదవుతుంది. ఐటీ రంగంలో ఇప్పటికే పెక్కు మార్పులు కనిపిస్తున్నాయి. మొత్తం కోడింగ్ ప్రాసెస్, ప్రోగ్రామింగ్ పనిని ఏఐకి అప్ప గిస్తున్నారు. ఈ కంపెనీలు సూచిస్తున్న పరిష్కారాలు క్లయింట్లకు ఉపయోగపడుతున్నాయి. ఆ క్లయింట్లు ఏఐ వినియోగంతో హెచ్చు సామర్థ్య స్థాయులతో తమ ప్రాజెక్టులను వేగవంతం చేసుకుంటు న్నారు. రిటైల్ రంగంలో, కస్టమర్ సంబంధ మాడ్యూల్ మొత్తాన్ని ఏఐ ద్వారా ప్రోగ్రామింగ్ చేస్తున్నారు. అది ఉత్పత్తులను సమర్థంగా డెలివరీ చేసేందుకు ఉపయోగపడుతోంది. స్టోరుకు వెళ్ళే వినియోగ దారుల ఇష్టాలు, అభిరుచుల సమాచారం మొత్తాన్ని ఏఐ క్రోడీక రిస్తోంది. వాటికి తగ్గట్లుగా ఆ యా ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం తేలికవుతోంది. ఆరోగ్య రక్షణ రంగంలో సప్లై చెయిన్ నిర్వహణను ఏఐ సమకూరుస్తోంది. ఏ వ్యాపార రంగానికైనా ఏఐ వినియోగం అనివార్యంగా మారుతోందనీ, దాన్ని ఉపయోగించు కోవడం వల్ల ప్రయోజనాలు కూడా ఉన్నాయనీ వీటివల్ల స్పష్టమవుతోంది. కంపెనీలు భవిష్యత్తుకు తగ్గట్లుగా వ్యాపార ప్రణాళికలు రూపొందించుకునేందుకు కూడా క్రమేపీ ఏఐని ఆసరా చేసుకుంటు న్నాయి. ఏఐ సాధనాలు అందించిన ఇన్‌పుట్ల ఆధారంగా వ్యూహాలు రచించుకుంటున్నాయి. బడ్జెట్ తయారు చేసుకునేటప్పుడే ప్రత్యర్థి సంస్థల నుంచి ఎదురుకాగల పోటీని అంచనా వేసుకోగలుగు తున్నాయి. కాకపోతే, ఏఐని ఒక టెక్నాలజీగా వినియోగించుకోవడం చౌక కాదు. విద్యుచ్ఛక్తి ఎక్కువ అవసరమవుతుంది. గ్లోబల్ డేటా సెంటర్ విద్యుత్ వినియోగం 2035 నాటికి 1,200 టెరావాట్ -గంట లను మించిపోవచ్చని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనా వేసింది. అంటే, 2024 స్థాయులకన్నా దాదాపు మూడింతలు ఎక్కువ. ఏఐ వృద్ధికి సమాంతరంగా విద్యుదుత్పాదన సామర్థ్యాన్ని పెంచు కోవాలి. అయితే, మున్ముందు ఈ వ్యయాలు తగ్గుతాయనీ, లాభాలు పెంచుకునే వీలుంటుందనీ కంపెనీలు భావిస్తున్నాయి. ఖర్చుల మాట అట్టేపెట్టినా, మన దేశంలో పరిస్థితులు ఎలా మార తాయన్నది చూసుకోవాలి. మనది మిగులు కార్మిక ఆర్థిక వ్యవస్థ. ఉద్యోగాల అవసరం ఉన్నవారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. నిపుణులైనవారు తక్కువ సంఖ్యలో ఉన్నారు. నైపుణ్యం పెద్దగా అవసరం లేని లాజిస్టిక్స్, నిర్మాణ రంగాలు ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. నిర్దిష్ట నైపుణ్యాలు ఉన్నవారు దొరకడం ఒక సవాల్. ఏఐ వినియోగాన్ని పెంచుకుంటున్న కంపెనీలు ఇపుడున్న సిబ్బందిని తిరిగి నిపుణులుగా తయారు చేయడంపై దృష్టి పెట్టాలి. లేదంటే వారిని గాలికి వదిలేసినట్లు అవుతుంది. అయితే, కొత్తగా నైపుణ్యాలను నేర్పించడానికి వయసు ఒక ప్రధాన సమస్యగా పరిణమిస్తోంది. కనుక, ఉద్యోగాలు కోల్పోయేవారి సంఖ్య పెరిగి తీరుతుంది. విశ్వవిద్యాలయ స్థాయిలో వివిధ కోర్సుల పాఠ్య ప్రణాళికల్లో ఏఐని అంతర్భాగం చేయడం వల్ల కొత్తగా ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చే మాట కూడా నిజం. ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్నవారికి మాత్రం కోతల బెడద తప్పకపోవచ్చు. సర్వేలో వెల్లడైన రెండవ పెద్ద అంశం- అసమానత. పెద్ద సంస్థలు పెట్టుబడులు పెట్టి, ఏఐ నిచ్చెనమెట్లు ఎక్కేస్తాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగా ఉంటుంది కనుక, అది వాటికి సాధ్యం కాని పని. ఇది ఆ రెండింటి మధ్య వ్యత్యాసాన్ని మరింత పెంచుతుంది. కొన్ని సంస్థలు పోటీ పడలేక రంగం నుంచి వైదొలగక తప్పని స్థితి ఏర్పడవచ్చు. ఈ అసమానత సమస్య సిబ్బందికి కూడా వర్తిస్తుంది. అవస రమైన నైపుణ్యం ఉన్నవారికి వెంటనే ఉద్యోగాలొస్తాయి. మామూలు ఉద్యోగాలలో కంటే ఎక్కువ జీతభత్యాలు లభిస్తాయి. మిగిలిన రంగాలవారి కన్నా ఐటీ రంగం ఎక్కువ జీతభత్యాలు ఇవ్వజూపగలగడం ఇప్పటికే చూస్తున్నాం. ఏఐ విషయంలోనూ అదే జరుగు తుంది. వస్తూత్పత్తి నుంచి కస్టమర్ సర్వీస్ వరకు వివిధ సంస్థలు తమ కార్యకలాపాలకు అవసరమైన చట్రాలను డిజైన్ చేయగలిగిన ఏఐ నిపుణులకి ఎక్కువ జీతాలు ఇవ్వజూపుతాయి.


తెలుగు దిన పత్రిక
https://aksharagalam.com
అక్షరగళం
నిజం..నిర్భయంగా
గ్రేటర్ -హైదరాబాద్







# జేఎస్ఆర్ కంప్లెక్స్ లో అగ్ని ప్రమాదం


**అక్షర గళం, మియాపూర్ :** విద్యుత్ బోర్డులో షాట్ సర్క్యూట్ కారణంగా మియాపూర్ మదీనాగూడ లోని జేఎస్ఆర్ కంప్లెక్స్ లో సెల్లార్ బీ2 లో మంగళవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో రెండు సెల్లార్లలో పొగతో నిండింది. సెల్లార్లలో దట్టమైన పొగలు అలుముకోవడంతో ఈ కాంప్లెక్స్ లో నారాయణ పాఠశాల, క్లిన్ సింక్ క్లినికల్ రీసర్చ్ ప్రయివేట్ లిమిటెడ్ ,విజేత సూపర్ మార్కెట్, ఓ రెస్టారెంట్ కొనసాగుతున్నాయి.దీంతో పాఠశాల యాజమాన్యం విద్యార్థులను బయటికి పంపించారు.అగ్నిమపాక అధికారులకు సమాచారం అందించడంతో కేపీహెచ్బీ అగ్నిమపాక సిబ్బంది అక్కడకు చేరుకొని సెల్లార్లోకి వెళ్లి మంటలు అర్పివేశారు. పొగను అదుపులోకి తీసుకవచ్చేందుకు చర్యలు చేపట్టారు. సెల్లార్ వాచ్ మెన్ రూమ్ లో వాచ్ మెన్ పడుకొని ఉన్నాడు. అగ్నిమపాక సిబ్బంది గమనించి అతనిని బయటకి తీసుకవచ్చారు.ఎవరికీ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ బోర్డులో షాట్ సర్క్యూట్ తో మంటలు అంటుకొని దాట్టమైన పొగ అలుముకుంది అని సమాచారం.



## పేద వ్యాపారులకు శాశ్వతంగా దుకాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటా

- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ డివిజన్ నుండి కూకట్‌పల్లి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలోని చెరువు గట్టు ప్రాంతంలో జీవనోపాధి కోసం చిన్న వ్యాపారులను ఇటీవల హైడ్రా అధికారులు ఖాళీ చేయించి ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించారు. అయితే ఆ స్థలంపై కొంతమంది వివాదం సృష్టించడంతో వ్యాపారులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి సంబంధిత రెవిన్యూ, మునిసిపల్ అధికారులతో మాట్లాడి, అవసరమైతే జిల్లా కలెక్టర్ , ఆర్‌డిఓ తో కూడా చర్చిస్తామని తెలిపారు. పేద కుటుంబాలకు ఇదే ఏకైక ఉపాధి మార్గమని, అదే సమయంలో రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు కూడా అవసరమేనని పేర్కొంటూ, రెండు అంశాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాన్ని వెల్లడించారు.ప్రత్యామ్నాయంగా చూపించిన స్థలం పూర్తిగా ప్రభుత్వ స్థలమని, అక్కడి లిటిగేషన్లు తొలగించి రెండు మూడు రోజుల్లో పేద వ్యాపారులకు శాశ్వతంగా దుకాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీనివాస్ , వ్యాపారులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తా

- **రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**


**అక్షర గళం, కాప్రా :**

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాప్రా సర్కిల్లో రూ. 51 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయనతో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంఎల్ఏ మర్రి లక్ష్మారెడ్డిలు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గెలీలియో ప్రాంతంలో రూ .22 కోట్లతో ఫుట్ బాల్ కోర్టు , నాచారం బండ బావిలో రూ. 9 కోట్లు, ఈసీఐఎల్ సర్కిల్లో రూ. 19 కోట్ల 36 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ స్వర్ణ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి

- **బి.ఆర్.ఎస్.ఎల్.పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్**

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** భక్తి, సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని బి.ఆర్. ఎస్.ఎల్.పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ అన్నారు. మంగళవారం గాజులా రామారం డివిజన్‌లోని బాలయ్య నగర్‌లో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలసి ఉత్సవాలలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మనసులకు శాంతి, స్ఫూర్తిని ఇస్తాయని తెలిపారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగేష్, సాయిలు, గోకుల్ ప్రసాద్, గంగయ్య, సునీల్ కుమార్ వర్మ, పార్వతి, శ్యామ్ సుందర్, చిన్న, గంగారాం , స్థానిక నాయకులు విజయ్ రామ్ రెడ్డి, కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, పరుష శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, సుంకరి చందు, తారా సింగ్, శివ నాయక్, చందు గౌడ్, నవీన్, అసిఫ్, చిన్న చౌదరి, మక్సూద్ భాయ్, గుట్ట వేణు యాదవ్, బౌరంపేట శ్రీనివాస్ రెడ్డి, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సమాజ సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సంఘం మరింత చురుకుగా పాల్గొని ఆదర్శంగా నిలవాలి

- **బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**

**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** సమాజ సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సంఘం మరింత చురుకుగా పాల్గొని ఆదర్శంగా నిలవాలని సూచించారు బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ భరోసా ఇచ్చారు. మంగళవారం పెట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో దుండిగల్ గండిమైసమ్మ మండల నాయీ బ్రాహ్మణుల సేవా సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు చిట్కుల అశోక్ నాయి, ప్రధాన కార్యదర్శి చిటుకుల రాజు నాయీ, వైస్ ప్రెసిడెంట్ సాయి నాయీ , వారి కమిటీ సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ . సంఘ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయి చీఫ్ సెక్రటరీ, వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ, చైర్మన్ జె.రవీందర్ నాయీ, మాజీ అధ్యక్షులు ఏ.రేణయ్య నాయీ, మహిళా అధ్యక్షురాలు మైలారం పద్మ నాయీ, పోచంపల్లి కృష్ణ నాయీ, బోరంపేట్ పరుశురామ్ నాయీ, సోషల్ మీడియా కన్వీనర్ శివ కుమార్ నాయీ, చింటూ నాయీ, మల్లంపేట్ అధ్యక్షులు విజయ్ నాయీ, అనిల్ నాయీ, రవికాంత్ నాయీ, తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కిన మాదాపూర్ ఎస్ఐ వినయ్

**అక్షర గళం, మాదాపూర్:** మరో అవినీతి తిమింగళం ఏసీబీకి చిక్కింది. కేసు విషయంలో నోటీసులు ఇచ్చేందుకు మాదాపూర్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేసి మొదటి విడుతలో రూ.50వేలు తీసుకుంటూ మంగళవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వకపోడంతో ఓ ఫైనాన్షియల్ కన్సల్టెన్సీకి చెందిన వ్యక్తి మీద మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై ఎస్ఐ వినయ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఇదే కేసుపై సదరు వ్యక్తి హైకోర్టుకు వెళ్లడంతో..అతనికి నోటీసులు ఇచ్చి విచారించాలని పేర్కొంది. దీంతో ఎస్ఐ వినయ్ నోటీసులు ఇచ్చేందుకు బాధితుడిని లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. అంత డబ్బు ఇచ్చుకోలేను అని చెప్పడంతో ఎస్ఐ రెండు దఫాలుగా ఇవ్వాలని తెలియజేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం బాధితుడు మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వినయ్కు రూ. 50 వేలు డబ్బు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఎస్ఐను అదుపులోకి తీసుకొని అతని సెక్షన్లో విచారణ చేపట్టారు. అనంతరం ఎస్ఐ వినయ్ను అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలించారు.



## 304 వాహనాలు ఆన్‌లైన్ వేలానికి సిద్ధం

**అక్షర గళం, మోయినాబాద్ :**

సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మోయినాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం, బౌరంపేట్ లోని వివిధ కంపెనీల మోడళ్ల కు చెందిన మొత్తం 304 వదిలివేసిన వాహనాలను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించేందుకు ప్రతిపాదించినట్లు సైబరాబాద్ ఎంటీఓ II ఎన్. వీరలింగం మంగళవారం వెల్లడించారు. సైబరాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ యాక్ట్-2004 సెక్షన్ 6(2), 7తో పాటు హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్లు 39, 40, 41 ప్రకారం ఈ వాహనాలను వేలం వేయడానికి అధికారాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వాహనాలపై యాజమాన్య హక్కు లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నవారు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి ఆరు నెలల లోపు సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు దరఖాస్తు చేసి తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. నిర్దిష్ట గడువులోగా ఎవరూ దావా చేయనట్లయితే, యజమాని లేని వాహనాలను పబ్లిక్ ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయిస్తామని స్పష్టం చేశారు. మోయినాబాద్ స్టేషన్‌లో ఉన్న వాహనాల వివరాలు ఎన్. వీరలింగం, ఎమ్‌టీఓ-II, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సెల్: 8712663357) పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పూర్తి వివరాలు సైబరాబాద్ పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పొందవచ్చని పేర్కొన్నారు.

## ఎన్నికల ప్రాంతాల్లో నేడు సెలవు

(మొదటిపేజీ తరువాత)

జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోజు ఎన్నికల పక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు రాష్ట్రంలో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూల్‌లకు సెలవులు ప్రకటించారు. దీంతో ఈసీ అధికారులు ఫిబ్రవరి 11న ఆయా ప్రాంతాల్లోని స్కూళ్లకు సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన ఒక రోజు తర్వాత రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ జరగనుంది. ఓట్ల లెక్కింపు పక్రియ అనేది పోలింగ్ జరిగిన ప్రాంతాల పరిధిలోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్‌లో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ నిర్వహించే స్కూల్‌లకు ఆరోజు అధికారులు సెలవులు ప్రకటించనున్నారు. ఈ పక్రియ ముగిసిన మరుసటి రోజు అంటే ఫిబ్రవరి 14న రెండో శనివారం, ఫిబ్రవరి 15న ఆదివారం ఎలాగో హాలీడే కావడంతో వరుసగా రెండ్రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్‌లకు సెలవులు ఉండనున్నాయి. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ వారంలో నాలుగు రోజులు పాటు సెలవులు దొరకనున్నాయి.



**ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం పోలింగ్ రోజును సెలవుగా ప్రకటించింది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు సెలవు వర్తించనుంది. అంతేకాకుండా, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఈ సెలవు వర్తించనుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే ఈ సెలవు వర్తించనుంది. తెలంగాణ వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 12,930 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,301 బాలెట్ బాక్సులను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. రేపు (ఫిబ్రవరి 11) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న ఫలితాలను ప్రకటించనున్నారు. పోలింగ్ కోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలింగ్ సమయంలో మద్యం షాపులు మూసేయడంతో పాటు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోనున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## బైక్‌పై ప్రమాదకర విన్యాసాలు

(మొదటిపేజీ తరువాత)

సూచించారు. బైక్ మీద చేసే ఈ చిత్రవిచిత్రమైన విన్యాసాలు చూడటానికి థ్రిల్లింగ్‌గా అనిపించవచ్చని.. కానీ అవి క్షణాల్లో ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడతాయని ఆయన హెచ్చరించారు. బైక్ మీద చేసే విన్యాసం.. నూరేళ్ల ఆయుష్షుకు వినాశనం అంటూ ఆయన పేర్కొన్నారు. చిన్న ప్రమాదం జరిగినా జీవితాంతం మంచానపడాల్సి వస్తుందని సీపీ అన్నారు. అంతేకాకుండా, మీ వల్ల ఇతరులు కూడా ప్రమాదాలబారిన పడొచ్చని తెలిపారు. సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం.. రోడ్డు మీద హీరోయిజం చూపించాలనే ఆశతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సజ్జనార్ సూచించారు. బైక్‌పై స్టంట్లు చేస్తూ వెనుక



కూర్చున్న వ్యక్తుల ప్రాణాలను కూడా రిస్క్‌లో పెడుతున్న ఈ చర్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి వాటి వల్ల కేసుల పాలై సమస్యలను కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. 'బాధ్యతగా డ్రైవ్ చేయండి' అంటూ సీపీ సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.


## సిద్ధిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

(మొదటిపేజీ తరువాత)

కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ బూతుల వర్షం ఆగిపోవడం సంతోషంగా ఉందని కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చూశాక.. పార్టీ గుర్తులు లేకుండా ఎన్నికలు జరిగితే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మంచినీరు, పారిశుధ్యం లోపిస్తోందని, ఈ అంశాలపై ఎన్నికల ప్రచారంలో చర్చ జరగలేదని ఆమె వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. కేవలం సిద్ధిపేట మున్సిపాలిటీకి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని.. హరీష్ రావు, ముఖ్యమంత్రికి మధ్య ఏముందో అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించకుండా.. ఆస్తులను అమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్‌లో అన్ని వర్గాలకూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 50 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చేయలేదని వెల్లడించారు. రుణమాఫీపై చర్చకు తాము సిద్ధమని.. సచివాలయాలనికి రమ్మంటారా.. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు రమ్మంటారా



అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు జాగృతి తరపున వినతి పత్రం అందిస్తామని కవిత తెలిపారు. లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా 12వ తేదీన బంద్‌కు జాగృతి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఈ క్రమంలోనే ఎంఐఎం పార్టీ పొద్దు తిరుగుడు పువ్వులా.. ఎవరు అధికారంలో ఉంటే వారి వెంట ఉంటుందని సెటైర్లు వేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాయల తెలంగాణకు ఒవైసీ బ్రదర్స్ మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ఆరఎసఎస్ మనిషి అన్న ఒవైసీ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సపోర్ట్ చేశారని కవిత విమర్శించారు.



## పరికి చెరువు నాలకు రిటైనింగ్ వాల్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాం

- **అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**అక్షర గళం, శేరిలింగంపల్లి :** కాలనీలకు వరదనీరు రాకుండా పరికి చెరువు నాలకు రిటైనింగ్ వాల్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపామని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. రెండు సార్లు కార్పొరేటర్ గా గెలిచి డివిజన్ ను ఎన్నో రకాలుగా అభివృద్ధి చేసి, ప్రజల మన్ననలు పొందిన కార్పొరేటర్గా పేరు తెచ్చుకున్న ప్రజా నాయకుడు దొడ్ల వెంకటేష్ గౌడ్ పదవి కాలం మంగళవారంతో పూర్తవుతున్న సందర్భంగా పలువురు నాయకులు కార్పొరేటర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం, ముచ్చటగా మూడోవసారి కూడా కార్పొరేటర్ గా గెలవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ శ్రీ అరేకపూడి గాంధీ ఆశీర్వాదంతో అల్విన్ కాలనీ డివిజన్ ను 450 కోట్ల పైచిలుక నిధులతో అభివృద్ధి చేశామని ఒకప్పుడు స్లంగా ఉండే డివిజన్ అంతా ఇప్పుడు ఎంతగానో అభివృద్ధి చెంది ఆధునిక అంగులతో కళకళలాడుతుందని తెలియజేశారు. డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్యం, మంచి నీరు వంటి అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందించి అభివృద్ధి చేశామని గుర్తుచేసారు. చిన్న చిన్న వర్షాలకే ముంపుకు గురైయే ఎల్లమ్మబండ ధరణి నగర్ వంటి తెలిపారు. గ్రేవీయార్డ్లు, వీధి దీపాలు, చెరువులు సంరక్షణ, రోడ్డు విస్తరణ వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమని అన్నారు. పేద ప్రజలు ఎక్కువగా ఉన్న డివిజన్లో పార్టీలతో సంబంధం లేకుండా ఎవరు చనిపోయిన వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించామని గుర్తు చేసారు. రెండుసార్లు కార్పొరేటర్ గా గెలపించి తన వెంటే ఉన్న అల్విన్ కాలనీ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దిన పత్రిక
http://aksharagalam.com
అక్షరగళం
నిజం..నిర్భయంగా


# క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

**కుర్మిద్ద సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం**






**యాచారం, అక్షరగళం :-** క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కుర్మిద్ద గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు అన్నారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో మంగళవారం గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సీజన్ 03 ను ఉపసర్పంచ్ అనేమోని రవీందర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ క్రీడలు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు దోహదపడుతాయని పేర్కొన్నారు. యువకులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను, వివిధ జట్టులకు జెర్సీలను, షాట్స్, షూ లను అందజేసిన స్పాన్సర్లను ఆర్గనైజర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగిలి రమేష్, సముద్రాల ప్రవీణ్, గోపలి కల్పన మహేందర్, నీలం విజయలక్ష్మి, మద్ది సురేష్, నందు, స్పాన్సర్లు సురిగి చంద్రయ్య గౌడ్, రమేష్, రాజు, సంతోషిని ప్రియా, తెల్గమల్ల శ్రీనివాస్, తెల్గమల్ల శ్రీకాంత్, గొట్టే మహేందర్, అనేమోని సోములు, అనేమోని శివకుమార్, బైకని శివకుమార్, గోపాలి పవన్ కుమార్, అనేమోని సాయికుమార్, పంబాల్ల శివ, ఆర్గనైజర్లు మర్ల కుమార్, ఢిల్లీ మణికంఠ, కెప్టెన్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సామాగ్రిని పోలింగ్ బూతులకు నిర్ణీత సమయంలో చేరుకునేలా చర్యలు తీసుకోవాలి

**అక్షర గళం, మేడ్చల్:** మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో ఎన్నికలకు ఉపయోగించే సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ను సాధారణ ఎన్నికల పరిశీలకులు నిర్మల కాంతి వెస్లే తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మంగళవారం పరిశీలించారు. మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లును పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి, సిబ్బందిని పోలింగ్ బూతులకు నిర్ణీత సమయంలో చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందిని కోరారు . స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కౌంటింగ్ టెబుల్స్ దగ్గర సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.



## ఎన్నికల సామగ్రిని జాగ్రత్తగా పంపిణీ చేయాలి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 10 (అక్షర గళం):** మున్సిపాలిటీ ఎన్నికలు జరిగే పోలింగ్ బూత్ లకు వెళ్లే సామగ్రిని జాగ్రత్తగా పంపిణీ చేయాలని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, తహసిల్దార్ ఫహీం ఖాద్రి , ఎంఈఓ పాండు లకు సూచించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని ఆర్డీఓ, సుశీందర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏ చిన్న పొరపాటు జరగకుండా పీఓలు, ఓపీఓలకు సామగ్రిని అందించాలన్నారు. మున్సిపల్ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వ ర్ లను నియమించినట్లు వెల్లడించారు. ఎన్నికలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలన్నారు.



# నేడు పురపాలిక సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలి పోలింగ్ సామాగ్రి పంపిణీ**
**పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు**
**ఎన్నికల అధికారి పుర కమిషన్ మహమ్మద్ షేక్**




**కల్వకుర్తి ఫిబ్రవరి 10 (అక్షర గళం ):** రెండవ సాధారణ పురపాలిక ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేసి పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లు సహకరించాలని ఎన్నికల అధికారి పుర కమిషనర్ మహమ్మద్ షేక్ మంగళవారం తెలిపారు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను పగడి బందీగా నిర్వహిస్తామని అన్నారు కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మొత్తం శ్రీపురుషుల ఓటర్ల సంఖ్య 26 వేల సున్నా 23 ఓట్లు ఉన్నాయని తెలిపారు ఎన్నికల సంబంధించి 20 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వీటి కోసం పోలీస్ సిబ్బంది తోపాటు అదనపు ఫోర్స్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వర్తించడానికి మొత్తం 220 సిబ్బందితోపాటు అదనపు సిబ్బంది 50 మంది ఎన్నికల విధులు నిర్వహిస్తారని ఆర్ ఓ ఏ ఆర్ ఓ లు (16) జోనల్ ఆఫీసర్లు (2) రూట్ ఆఫీసర్లు (5) పోలింగ్ ఆఫీసర్లు (44) ఏపీ ఓలు ఓ పి ఓలు(176) వార్డు ఆఫీసర్లు(10) మైక్రో అబ్జర్వ (10 )మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటారని ఎన్నికలకు సంబంధించి ఓటర్లకు త్రాగునీటి వసతులతో పాటు టెంట్లు వేయించామని వృద్ధులకు వికలాంగులకు వీలు చేర్లతో పాటు వారికి సౌకర్యంగా సిబ్బందిని నియమించామని తెలిపారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి సాయి వెంకట్ రెడ్డి ఆర్డిఓ జనార్దన్ రెడ్డి ఎంపీడీవో వెంకట రాములు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 10 (అక్షర గళం):** మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలని మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ సూచించారు. మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ఆలేటి నారాయణ ఫంక్షన్ హాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి అడిషనల్ డీసీపీ, ఏసీపీ జానకి రెడ్డి లతో కలిసి మంగళవారం సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమన్నారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన ప్రాంతాలు వదలవద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలని, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కాని వారిని పరిసరాల్లో రానివ్వొద్దని, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు ఏమైనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను కచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు సీఐ జానకి రామ్ రెడ్డి, ఎస్ఐ లు వెంకటేష్, శ్రీకాంత్, సీతారాం రెడ్డి, చంద్రశేఖర్ చంద్రశేఖర్, శేఖర్, ఏఎస్ఐ లు రామ్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పీఎంఎఫ్ఎంఈ స్కీం ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఏపీఎం రామాస్వామి**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 10 (అక్షర గళం):** స్వయం సహాయక సంఘాలలో అర్హులైన సభ్యులు ప్రధాన మంత్రి ఫోర్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) స్కీంను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు ఏపీఎం నీరజ, తలకొండపల్లి ఏపీఎం రామస్వామిలు కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ స్కీం ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టర్ లో అసంఘటిత విభాగాలలో ప్రస్తుతం ఉన్న వ్యక్తిగత సూక్ష్మ సంస్థల పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఆ రంగంలో ఉన్న సూక్ష్మ సంస్థలను లాంచన ప్రాయముగా చేయడం రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, స్వయం సహాయక బృందాలకు అందించడం పథకం ఉద్దేశమని వారు వివరించారు. సూక్ష్మ సంస్థల యొక్క వ్యక్తిగత, గ్రూపు మద్దతు, ఉత్పత్తులకు బ్రాండింగ్ మార్కెటింగ్, అర్హత కలిగిన వ్యక్తిగల మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టు ఖర్చులో 35 శాతం గరిష్ఠ పరిమితితో యూనిట్ కు పది లక్షల వరకు సబ్సిడీ, ఆహార శుద్ధి రంగాన్ని సంస్థ గతంగా బలోపేతం చేయడం, బలమైన ప్రాజెక్టు మేనేజ్మెంట్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేయడం, వ్యక్తిగత సూక్ష్మ సంస్థలకు ట్రైనింగ్, హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. ఆమనగల్లు, తలకొండపల్లి మండలలలోని ఆసక్తి ఉన్న స్వయం సహాయక సంఘాలలోని అర్హత కలిగిన సభ్యుల ద్వారా దరఖాస్తుల స్వీకరించి ఎంపిక చేసి ఈ నెల 14వ తేదీలోగా డిఆర్డిఏ కార్యాలయానికి డాక్యుమెంటు లతో దరఖాస్తులను అందజేయాలని పేర్కొన్నారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి ఆహ్వాన పత్రిక అందజేత

**వెల్దండ ఫిబ్రవరి 10 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ 34వ వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేశారు కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఎండి రషీద్ గుద్దేటి కిష్టాల్ రాజశేఖర్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం కమిటీ సభ్యులు అన్నదానం కృష్ణయ్య చారి మిర్యాల రాజయ్య పురుషోత్తం చారి పాండు చారి రామాచారి తదితారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి...



**వెల్దండ ఫిబ్రవరి 10 (అక్షర గళం):** కల్వకుర్తి మున్సిపాలిటీలో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని వెల్దండ మండల సర్పంచుల సంఘం మండల అధ్యక్షురాలు వద్యావత్ భాగ్యమ్మ పూల్ సింగ్ లు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారంలో నల్లమల్ల ప్రాంత ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో మున్సిపాలిటీకి నిధుల వరద వస్తుందని,పట్టణ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని విజ్ఞప్తిచేశారు. ప్రజాసంక్షేమమేధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంబూల శ్రీకాంత్, శ్రీశైలం, దేశ్య నాయక్,చంద్యా నాయక్, పూల్ సింగ్, రంజిత్ నాయక్, డాక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జన్మదిన వేడుకలు

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గాడిల వెంకటేశ్వర్లు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పెట్బషీరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ సేవలో మరింత చురుకుగా పనిచేయాలని ప్రోత్సహించారు. ప్రజల సంక్షేమానికి అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు చీఫ్ సెక్రటరీ,వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ, చైర్మన్ జె.రవీందర్ నాయీ, మాజీ అధ్యక్షులు ఏ.రేణయ్య నాయీ, మహిళా అధ్యక్షురాలు మైలారం పద్మ నాయీ, పోచంపల్లి కృష్ణ నాయీ, బోరంపేట్ పరుశురామ్ నాయీ, సోషల్ మీడియా కన్వీనర్ శివ కుమార్ నాయీ, చింటూ నాయీ, మల్లంపేట్ అధ్యక్షులు విజయ్ నాయీ, అనిల్ నాయీ, రవికాంత్ నాయీ, తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటాం

**జగద్గిరిగుట్ట ఇన్ స్పెక్టర్ వెంకటేశం**

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని జగద్గిరిగుట్ట ఇన్ స్పెక్టర్ వెంకటేశం హెచ్చరించారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ నేపథ్యంలో మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి ప్రస్తుత కార్యకలాపాలను జగద్గిరిగుట్ట ఇన్ స్పెక్టర్ వెంకటేశం ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, నేరాలకు పాల్పడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు.



## సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం

**- జిల్లా గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి**

**ఆమనగల్లు, ఫిబ్రవరి 10 (అక్షర గళం):** సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కృషి చేస్తుందని ఆ క్లబ్ జిల్లా గవర్నర్, డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కొండ్రిగాని బోడు తండాలో క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ క్లబ్ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ శిబిరంలో దాదాపు 172 మందికి జనరల్ వైద్య పరీక్షలు, మధుమేహ నిర్ధారణ పరీక్షలు కంటి శుక్లాల పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా పశుసంవర్ధక సేవలను కూడా అందిస్తూ ఆవు, దూడలకు నట్టల నివారణ మందులు వేసి వాటి ఆరోగ్యాన్ని కాపాడే చర్యలు తీసుకున్నారు. ఆరోగ్యంగా ఉన్న దూడల యజమానులకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శారద బిక్కు, క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, చెన్న కిషన్ రెడ్డి, తాళ్ల అంజయ్య, జనార్ధన్ రెడ్డి, జూలూరు లింగయ్య, ఓంకారం, చెగురి వెంకటేష్, బిచ్యా నాయక్, ఎం.డి. జహంగీర్ అలీ, చంద్రశేఖర్, సంపత్ కుమార్, కొరివి వెంకటయ్య, జంగయ్య, శ్యామ్ గౌడ్, క్యామ రాజేష్ మరియు డాక్టర్లు దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పీఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.



## గుండాల శివరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత

**వెల్దండ ఫిబ్రవరి 10 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని గుండాల దక్షిణ కాశి శ్రీ శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయం వెల్దండ మండలం గుండాల గ్రామంలో నిర్వహించు మహాశివరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి కి కల్వకుర్తిలో శ్రీ అంబాలింగేశ్వర స్వామి ఆలయం కమిటీ చైర్మన్ పూజారులు ఆహ్వాన పత్రికను శ్రీ శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవ వేడుకలకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెపల్లి సందీప్ రెడ్డి, పూజారులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతి రెడ్డి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ కుందారం తండా సర్పంచ్ గన్యా నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి శేఖర్ పుల్లయ్య కడారి శ్రీనివాస్ యాదవ్ ఆలయం కమిటీ అర్చకులు కృష్ణయ్య శర్మ శివ కుమార్ శర్మ సురేష్ శర్మ నరహరి శర్మ తదితారులు పాల్గొన్నారు

## భారత్‌పై అమెరికా జీరో టారిఫ్‌లు విధిస్తే.. క్రికెట్ మ్యాచ్ గెలిచేది: పీయూష్ గోయల్



టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్, యూఎస్ఏ మ్యాచ్‌కు సుంకాలను ముడిపెడుతూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సరదాగా వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై అమెరికా జీరో టారిఫ్‌లు విధించి ఉంటే.. క్రికెట్ మ్యాచ్ గెలిచేదని అన్నారు. భారత్‌అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి (FTA) అంగీకారం కుదిరిన సంగతి తెలిసిందే. భారత్ ఉత్పత్తులపై సుంకాలను అగ్రరాజ్యం 18 శాతానికి తగ్గించింది. ఈ డీల్ నేపథ్యంలో భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఇచ్చిన విందుకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ''భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో యూఎస్ఏ టీమ్‌కు విజయం దక్కకపోయినా.. ఆట తీరు అద్భుతం. క్రికెట్ గురించి పెద్దగా తెలియకపోయినా.. కొన్నేళ్లక్రితమే ఆటను మొదలుపెట్టిన ఈ జట్టు మెరుగైన ప్రదర్శన చేసింది. సెర్గియో ఈ గేమ్‌ను బాగా ఎంజాయ్ చేశారు. 18 శాతం సుంకాలు విధించకపోయి ఉంటే.. గెలిచి ఉండేవాళ్లమని అప్పుడు సెర్గియో అనుకొని ఉంటారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక సూచన చేస్తున్నాను. భారత్‌పై అమెరికా జీరో టారిఫ్‌లు విధించి ఉంటే.. మీ టీమ్ మ్యాచ్ గెలిచిఉండేది. ఏదేమైనప్పటికీ.. అమెరికా జట్టు ప్రదర్శన చూసి నేను ఆశ్చర్యపోయాను'' అని గోర్‌ను ఉద్దేశించి మంత్రి అన్నారు. టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా శనివారం రాత్రి భారత్, యూఎస్ఏ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌తో ఆతిథ్య భారత్ శుభారంభం చేసింది. ముంబయి వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో అమెరికాపై 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. చివరివరకు పోరాడినా యూఎస్ఏ ఓటమి నుంచి తప్పించుకోలేకపోయింది. యూఎస్ఏ జట్టు ఆటతీరుకు ప్రశంసలు దక్కాయి.

## రిలయన్స్ దూకుడు.. సదరన్ హెల్త్ ఫుడ్స్ కొనుగోలు





**దిల్లీ:** ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ తన ఎఫ్ఎంసీజీ వ్యాపార విస్తరణలో దూకుడుగా ముందుకెళుతోంది. రిలయన్స్ అనుబంధ సంస్థ రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తాజాగా తమిళనాడుకు చెందిన సదరన్ హెల్త్ ఫుడ్స్‌ను కొనుగోలు చేసింది. తద్వారా మిల్లెట్ ఆధారిత ఆహార ఉత్పత్తుల సెగ్మెంట్లోకి రిలయన్స్ ప్రవేశించింది. కొనుగోలు వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఇటీవల ఆస్ట్రేలియాకు చెందిన బేవరేజస్ బ్రాండ్ గుడ్‌నెస్ గ్రూప్ గ్లోబల్‌లో మెజారిటీ వాటా దక్కించుకున్న కొద్ది రోజులకే ఆ కంపెనీ నుంచి ఈ ప్రకటన వెలువడడం గమనార్హం. మన్నా బ్రాండ్ పేరుతో ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులను రెండు దశాబ్దాలుగా సదరన్ ఫుడ్స్ విక్రయిస్తోందని ఆర్‌సీపీఎల్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మన్నా బ్రాండ్ ప్రవేశంతో ఆర్‌సీపీఎల్ ఆహార ఉత్పత్తుల విభాగం మరింత బలోపేతం అవుతుందని తెలిపింది. ఇప్పటికే ఉదయం, ఇండిపెండెన్స్, ఎస్ఐఎల్ వంటి బ్రాండ్లను రిలయన్స్ కొనుగోలు చేసింది. తక్కువ ధరలో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఆహార ఉత్పత్తులను అందించడమే తమ లక్ష్యమని ఆర్‌సీపీఎల్ డైరెక్టర్ టీ కృష్ణ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఈ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

## వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల నేపథ్యంలో వరుసగా మూడో రోజూ సూచీలు లాభపడ్డాయి. కొన్ని కంపెనీలు మెరుగైన త్రైమాసిక ప్రకటించడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. సెన్సెక్స్ 200 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 25,900 ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 84,210 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,065.75) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,482.95 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 208.17 పాయింట్ల లాభంతో 84,273.92 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 67.85 పాయింట్ల లాభంతో 25,935.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.57గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.

## యూపీఐ ద్వారా పీఎఫ్ ఉపసంహరణ కోసం.. కొత్త ఈపీఎఫ్ఓ యాప్




**దిల్లీ:** ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) చందాదారులు, తమ ఈపీఎఫ్‌లో ఉన్న సొమ్మును యూపీఐ పేమెంట్ గేట్‌వే ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఉపసంహరించుకునే సదుపాయం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానుంది. ఇందుకోసం సరికొత్త ఈపీఎఫ్ఓ మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈపీఎఫ్‌లో కొంత భాగం మినహా మెజారిటీ వాటాను చందాదారులు తమ బ్యాంకు ఖాతాలోకి యూపీఐ ద్వారా ఉపసంహరించుకునే సౌలభ్యాన్ని తీసుకొచ్చే ప్రాజెక్టుపై కార్మిక శాఖ పనిచేస్తుంది. ఈపీఎఫ్ఓ సరికొత్త మొబైల్ యాప్‌ను తీసుకురానుందని, ఇందులో సభ్యులు యూపీఐ ద్వారా సొమ్మును వెనక్కి తీసుకోవచ్చని, పాస్‌బుక్ బ్యాలెన్స్ వంటి ఇతర సేవలను కూడా పొందొచ్చని వెల్లడించాయి. కొత్త మొబైల్ యాప్‌లో బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసేందుకు ఎంత ఈపీఎఫ్ మొత్తం అందుబాటులో ఉంది

# భారత్‌కు 74 రోజుల చమురు నిల్వలు..



అంతర్జాతీయంగా భౌగోళికరాజకీయ అనిశ్చితులతో ఎదురయ్యే ఆకస్మిక పరిస్థితులకు తగ్గట్టుగా ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి. ప్రస్తుతం ఇరాన్‌అమెరికా ఉద్రిక్తత వేళ ముడిచమురు సరఫరాకు ఏమైనా అంతరాయం కలుగుతుందా..? అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో భారత్ వ్యూహాత్మక చమురు నిల్వలపై కేంద్రం స్పందించింది. 74 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి వెల్లడించారు. అయితే వాటిని ఇంకా పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఇంధన సంస్థల నిబంధనల ప్రకారం 90 రోజుల నిల్వలు ఉండాలి. ఆ లక్ష్యంగా దిశగా భారత్ చర్యలు చేపడుతోందని మంత్రి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఏవైనా యుద్ధం, ఆంక్షలు వంటి భారీ అంతరాయాలు ఏర్పడితే.. ఆ అత్యవసర సమయంలో వ్యూహాత్మక నిల్వలు కీలకంగా మారతాయి. మరి ఆ చమురును ఎక్కడ స్టోర్ చేస్తారో తెలుసా..? భూగర్భంలో ఇంజినీరింగ్ నైపుణ్యాలతో తవ్విన గుహలలో ఆ ఆయిల్‌ను నిల్వచేస్తారు. అలాంటివి విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్), మంగళూరు (కర్ణాటక), పదూర్ (కర్ణాటక) లో ఉన్నాయి. వాటి సామర్థ్యం దాదాపు 5.33 మిలియన్ల టన్నులు. చాందిఖోల్ (ఒడిశా), పదూర్ (సామర్థ్యం పెంపు) నిల్వకేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయి. బికనేర్ (రాజస్థాన్), బినా (మధ్యప్రదేశ్) లో కొత్త కేంద్రాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి.

గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల వరద.. ఈక్విటీలతో సమానంగా ఈ స్టోరేజ్ సైట్స్ అన్నీ సహజమైనవి కావు. అవి ప్రత్యేకంగా నిర్మించిన భూగర్భరాతి గుహలు. వాటిని అధునాతన టన్నెలింగ్, బ్లాస్టింగ్ టెక్నిక్స్‌తో తీర్చిదిద్దారు. దశాబ్దాల పాటు చమురు నిల్వ (oil Reserves) చేసేందుకు వాటిని నిర్మించారు. భూ ఉపరితల ట్యాంకుల్లో చమురు నిల్వ చేయడం కంటే.. ఈ గుహలను ఉపయోగించడం చౌకైనది. సురక్షితం కూడా. అగ్ని ప్రమాదాలు, వైమానిక దాడులు, ప్రకృతి విపత్తుల నుంచి అవి తట్టుకోవడమేగాకుండా.. చమురు బాష్పీభవనాన్ని పరిమితం చేస్తాయి. ఈ గుహలు లీకేజీ, కాలుష్యాన్ని నివారించేలా వాటిని తీర్చిదిద్దారు. వీటిని ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్ నిర్వహిస్తోంది. ఇది కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆయిల్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ బోర్డ్ యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఇది .

## ఏఐ కంటెంట్‌పై కేంద్రం కీలక ఆదేశాలు





దిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందిన కంటెంట్ కొత్త సవాళ్లు విసురుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా లేబుల్ వేయాలని కేంద్రం ఆదేశించింది. ఏఐ కంటెంట్‌ను అందరూ సులువుగా గుర్తించేలా ఆ లేబుల్ ఉండాలని సూచించింది. ఒకసారి అప్లయ్ చేశాక లేబుల్‌ను గానీ, మెటా డేటాను గానీ తొలగించడానికి లేదా కనబడకుండా చేయడానికి వీల్లేకుండా ఉండాలంది. అలాగే, చట్టవిరుద్ధమైన, అసభ్య, మోసపూరిత ఏఐ కంటెంట్‌ను నిరోధించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఆటోమేటెడ్ సాధనాలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంది. ఏఐ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ప్రతి మూడునెలలకోసారి యూజర్‌కు సందేశాలు పంపించాలని సామాజిక మాధ్యమాలకు ఆదేశించింది. ఏఐ జనరేటెడ్ లేదా డీప్‌ఫేక్ కంటెంట్‌ను తొలగించాలని ప్రభుత్వం లేదా కోర్టులు ఆదేశించినప్పుడు దాన్ని మూడు గంటల్లోనే తొలగించేలా సామాజిక మాధ్యమాలకు కేంద్రం గడువు విధించింది.

## చర్చనీయాంశంగా ఆంత్రోపిక్ ఇంజినీర్ రాజీనామా

'ఆంత్రోపిక్' సంస్థ తీసుకొచ్చిన కొత్త ఏఐ టూల్ ఎంత సంచలనం సృష్టించిందో తెలిసిందే అయితే తాజాగా ఆ కంపెనీని ఒక కీలక ఉద్యోగి వీడటం చర్చనీయాంశంగా మారింది. తన రాజీనామా గురించి చెప్తూ.. సేఫ్‌గార్డ్స్ రీసెర్చ్ టీమ్‌ను నడిపించిన మృణాక్ శర్మ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఈ నిర్ణయం వెనక గల కారణాన్ని వివరించారు. ''ముందుకుసాగాల్సిన సమయం ఆసన్నమైందని అర్థమైంది. మన పరిస్థితి గురించి నిరంతరం ఆలోచిస్తున్నాను. ఈ ప్రపంచం ప్రమాదంలోఉంది. ఒక్క ఏఐ, జీవాయుధాలే కాదు.. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభాలతో ప్రమాదంలో ఉంది. పెరుగుతున్న సామర్థ్యాలకు తగ్గట్టుగా మన విజ్ఞానాన్ని పెంచుకోవాల్సి ఉంది. అప్పుడే మనం ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కోగలం'' అని మృణాక్ రాసుకొచ్చారు. ఇకనుంచి కవిత్వంపై దృష్టిపెట్టాలనుకుంటున్నట్లు సూచనాప్రాయంగా వెల్లడించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి స్టాటిస్టికల్ మెషిన్ లెర్నింగ్‌లో పీహెచ్‌డీ చేసిన మృణాక్.. ఆ తర్వాత ఆంత్రోపిక్ సంస్థలో చేరారు. ఏఐ ఆధారిత బయోటెర్రరిజం నుంచి వచ్చే ముప్పును తగ్గించేందుకు గార్డ్‌రెయిల్స్ (రక్షణగా)ను అభివృద్ధి చేశారు. ఏఐ చాట్‌బాట్‌ల అతివినియోగంతో వచ్చే ముప్పుపై అధ్యయనం చేశారు.

## వాట్సప్ వెబ్‌లో కొత్త ఫీచర్.. యాప్ లేకుండానే కాల్స్

ప్రముఖ మేసేజింగ్ యాప్ వాట్సప్ తన వెబ్ వెర్షన్‌లో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. కొత్తగా వాయిస్, వీడియో కాలింగ్ ఆప్షన్లను అందుబాటులోకి తెచ్చింది. దీంతో యూజర్లు ఎలాంటి అదనపు సాఫ్ట్‌వేర్ ఉపయోగించకుండానే నేరుగా వెబ్ నుంచే ఆడియో/ వీడియో కాల్స్ చేసుకోవచ్చు. యూజర్లు వ్యక్తిగత చాట్ విండోలో కాల్ బటన్ కనిపిస్తుంది. కొద్దిమంది యూజర్లకు మాత్రమే ప్రస్తుతం ఈ ఫీచర్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. వాట్సప్‌లో ప్రస్తుతం ఆడియో, వీడియో కాల్స్ మాట్లాడాలంటే.. మొబైల్ యాప్ ఉండాలి. ల్యాప్‌టాప్/ పీసీలపై పనిచేసేవారైతే వాట్సప్ విండోస్ లేదా మ్యాక్ వెర్షన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇప్పుడు వాట్సప్ వెబ్‌లోనే ఈ సదుపాయం అందుబాటులోకి వస్తోంది. ఎవరికైనా కాల్ చేయాల్సివస్తే ఎలాంటి యాప్ డౌన్‌లోడ్ అవసరం లేకుండా ఇకపై నేరుగా కాల్స్ చేయొచ్చు. పరిమిత సంఖ్యలో యూజర్లకు తీసుకొచ్చిన ఈ సదుపాయం త్వరలో అందరికీ రానుంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ మాదిరిగా వాట్సప్ వెబ్ నుంచి చేసే కాల్స్‌కు కూడా ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉంటుంది.




## గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల వరద.. ఈక్విటీలతో సమానంగా..

**దిల్లీ:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. జనవరి నెలలో నికరంగా రూ.24,028 కోట్లు మాత్రమే వచ్చాయి. అంతకు ముందు నెలతో పోలిస్తే నిధుల ప్రవాహం 14 శాతం తగ్గుముఖం పట్టింది. ఈక్విటీల్లోకి పెట్టుబడులు తగ్గడం వరుసగా రెండో నెల. మార్కెట్ పరిస్థితులు, భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడం ఇందుకు కారణం. అదే సమయంలో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లలోకి భారీగా పెట్టుబడులు తరలిరావడం విశేషం. ఈ మేరకు మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ యాంఫీ జనవరి నెలకు సంబంధించిన గణాంకాలను విడుదల చేసింది.

యాంఫీ డేటా ప్రకారం.. మ్యూచువల్ ఫండ్ల సంస్థల (ఏఎంసీ) నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువ పెరిగింది. డిసెంబర్‌లో రూ.80.23 లక్షల కోట్లుగా ఉన్న ఈ విలువ రూ.81.01 లక్షల కోట్లకు చేరింది. మొత్తంగా మ్యూచువల్ ఫండ్స్ నుంచి డిసెంబర్‌లో రూ.66,591 కోట్ల నిధులు తరలిపోగా.. జనవరి నెలలో వివిధ కేటగిరీల్లో నికరంగా రూ.1.56 లక్షల కోట్ల నిధులు వచ్చాయి.




ఈక్విటీ స్కీమ్స్‌లో ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.7,672 కోట్లు, మిడ్‌క్యాప్ ఫండ్స్ రూ.3,185 కోట్లు, లార్జ్ అండ్ మిడ్‌క్యాప్ ఫండ్స్ రూ.3,182 కోట్లు చొప్పున నిధులను ఆకర్షించాయి. లార్జ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.2,005 కోట్లు రాగా.. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.2,942 కోట్లు నిధులొచ్చాయి. ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్ (ELSS) నుంచి రూ.593.69 కోట్లు తరలిపోయాయి. మదుపర్ల నుంచి ప్రాఫిట్ బుకింగ్, ట్యాక్స్ సంబంధిత అడ్జెస్ట్‌మెంట్ల వల్ల ఈ పరిస్థితి నెలకొందని యాంఫీ పేర్కొంది. ఇదే నెలలో డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లోకి రూ.74,827 కోట్ల నిధులు వచ్చాయని తెలిపింది.

**గోల్డ్ రష్:** బంగారం ధరల్లో భారీ పెరుగుదల నేపథ్యంలో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లోకి నిధులు భారీగా తరలివచ్చాయి. డిసెంబర్ నెలలో రూ.11,647 కోట్ల పెట్టుబడులు గోల్డ్ ఈటీఎఫ్‌లోకి రాగా.. జనవరిలో రూ.24,040 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అంటే నెలవారీగా చూసినప్పుడు నిధులు రెట్టింపయ్యాయి. దాదాపు ఈక్విటీ పెట్టుబడులతో సమానంగా ఈ కేటగిరీలోకి నిధులు తరలివచ్చాయి.




# యూఏఈపై 10 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ విజయం

టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్ జట్టు మరోసారి తన ఆటతీరుతో అదరగొట్టింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో కివీస్ ఓపెనర్లు టిమ్ సిఫర్ట్, ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి జట్టుకు 10 వికెట్ల భారీ విజయాన్ని అందించారు. చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా మంగళవారం జరిగిన ఈ పోరులో న్యూజిలాండ్ ఏకపక్షంగా ఆధిపత్యం చాటింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. ఓపెనర్లు మహమ్మద్ వసీమ్, అలీషాన్ షరాఫు జట్టుకు మంచి ఆరంభం ఇచ్చారు. కివీస్ బౌలర్లకు చుక్కలు చూపించిన ఆ జోడీ పవర్‌ప్లే లోనే బౌండరీలు రాబట్టింది. ముఖ్యంగా వసీమ్ దూకుడుగా ఆడుతూ బౌలర్లపై ఒత్తిడి తెచ్చాడు. వసీమ్ 45 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 66 పరుగులు చేశాడు. షరాఫు 47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 55 పరుగులు సాధించి అర్ధ శతకం పూర్తి చేశాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో యూఏఈ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినా చివరి ఓవర్లలో వేగంగా పరుగులు జోడించి 173 పరుగుల లక్ష్యాన్ని నిలబెట్టగలిగింది. 174 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఓపెనర్లు మాత్రం ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వలేదు. టిమ్ సిఫర్ట్, ఫిన్ అలెన్ ఇద్దరూ ఆరంభం నుంచే దాడి ధోరణి ప్రదర్శించారు. ఫోర్లు, సిక్సర్లతో బౌండరీల వర్షం కురిపిస్తూ స్కోరు బోర్డును వేగంగా నడిపించారు. సిఫర్ట్ కేవలం 42 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 89 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరోవైపు అలెన్ 50 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 84 పరుగులు సాధించాడు. ఇద్దరూ పోటీగా ఆడుతూ యూఏఈ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చాటారు. సిఫర్ట్ 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, అలెన్ 27 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. వీరిద్దరి మధ్య 175 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొంది. ఇది టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఏ వికెట్‌కైనా నమోదైన అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. ఈ రికార్డు స్టాండ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చేశారు. కేవలం 15.2 ఓవర్లలోనే ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించి న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది.వ
యూఏఈ బౌలర్లలో లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ హైదర్ అలీ తప్ప మరెవరూ ప్రభావం చూపలేకపోయారు. ఎక్కువగా లెంగ్త్ బాల్స్ వేయడంతో కివీస్ బ్యాటర్లు వాటిని సులభంగా బౌండరీలకు తరలించారు. అలెన్ తన ఇన్నింగ్స్‌లో టీ20 అంతర్జాతీయాల్లో 100 సిక్సర్ల మైలురాయిని కూడా అందుకోవడం మరో ప్రత్యేకత.

ఈ విజయంతో న్యూజిలాండ్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలిచి పాయింట్ల టేబుల్?లో తన స్థానం బలోపేతం చేసుకుంది. గత ఎడిషన్‌లో నిరాశపరిచిన కివీస్ ఈసారి మాత్రం గట్టి హెచ్చరికలు పంపుతున్నట్టు కనిపిస్తోంది.

మరోవైపు టోర్నీలో ఇదే తొలి మ్యాచ్ ఆడిన యూఏఈకి ఇది కఠినమైన పాఠమైంది. తదుపరి మ్యాచ్‌ల్లో మెరుగైన ప్రదర్శన ఇవ్వాలంటే బౌలింగ్‌లో మార్పులు అవసరమని స్పష్టమైంది. మొత్తంగా చూస్తే, చెన్నైలో అభిమానులు న్యూజిలాండ్ ఓపెనర్ల సుడిగాలి ఇన్నింగ్స్‌ను ఆస్వాదించారు. సిఫర్ట్ అలెన్ జోడీ సృష్టించిన రికార్డు భాగస్వామ్యం ఈ మ్యాచ్‌ను చిరస్మరణీయంగా మార్చింది. టీ20 ప్రపంచకప్‌లో కివీస్ టైటిల్ రేసులో బలమైన పోటీదారులని ఈ విజయం మరోసారి చాటిచెప్పింది.

# ఫిబ్రవరి 15న భారత్, పాకిస్తాన్ జట్ల పోరు!




తప్పని పరిస్థితుల్లో పాకిస్తాన్ తోక ముడిచింది. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా చివరికి తన నిర్ణయం మార్చుకోవలసి వచ్చింది. పాకిస్తాన్ ప్రభుత్వం తమ జట్టు టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడదని ఫిబ్రవరి 1న ప్రకటించింది. కొన్ని రోజుల హైడ్రామా తర్వాత, పాకిస్తాన్ జట్టు టీమిండియాతో మ్యాచ్ ఆడుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదట పాక్ కి 3 కండీషన్లు పెట్టింది. అయితే ౹పు వాటిని అంగీకరించలేదు. దాంతో చివరికి పాకిస్తాన్ ప్రభుత్వం, పీసీబీ దిగి రావాల్సి వచ్చింది. ఇప్పుడు భారత్, పాకిస్తాన్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులు ఎదురుచూస్తున్నారు. టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ ఆసియా జట్లు గ్రూప్ Aలో ఉన్నాయి. భారత్ తన మొదటి మ్యాచ్‌లో అమెరికా (USA)ని ఓడించగా, నెదర్లాండ్స్‌తో జరిగిన తన మొదటి మ్యాచ్‌లో పాకిస్తాన్ విజయం సాధించింది. పాకిస్తాన్ నెక్స్ట్ మ్యాచ్ అమెరికాతో తలపడనుంది. భారత్ గురువారం నాడు తమ రెండో మ్యాచ్ నమీబియాతో ఆడనుంది. తమ మూడవ మ్యాచ్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు ఢీకొంటాయి. మైదానం బయట మాటల తూటాలు పేల్చుతున్న పాక్ జట్టు మ్యాచులో ఏం చేస్తుంది, ఎలాంటి ప్రదర్శన చేస్తుంది అనేది ఆసక్తికరంగా మారింది. టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్, పాకిస్తాన్ జట్ల పోరు 27వ మ్యాచ్ అవుతుంది. ఈ మ్యాచ్ ఆదివారం (ఫిబ్రవరి 15న) ఐసీసీ షెడ్యూల్ చేసింది.భారత్, పాక్ మధ్య మ్యాచ్ తటస్థ వేదికలో జరుగుతుంది. గత కొన్నేళ్లుగా పాక్ లో మ్యాచులు ఆడటం లేదు. అయితే ఐసీసీ ఈవెంట్లలో మాత్రం ఈవెంట్స్‌లో భారత్ లో మ్యాచ్‌లు నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ తరువాత పాక్ జట్టు భారత్ రావడానికి నిరాకరిస్తోంది. భారత్ సైతం పాక్ తో స్వదేశంలో మ్యాచులకు సిద్ధంగా లేదు. టీ20 వరల్డ్ కప్ లో ఈ జట్లు తటస్థ వేదిక అయిన కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరుగుతుంది. ఈసారి పొట్టి ప్రపంచ కప్‌ను భారత్, శ్రీలంక జట్లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఫిబ్రవరి 15న టీ20 ప్రపంచ కప్‌లో మొత్తం 3 మ్యాచ్‌లు ఉన్నాయి. టీమిండియా, పాకిస్తాన్ మ్యాచ్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ 6:30 గంటలకు వేస్తారు. భారత్, పాక్ మ్యాచ్ కనుక వీకెండ్ అందులోనూ ఆదివారం వచ్చేలా ఐసీసీ షెడ్యూల్ చేసింది. ఈ మ్యాచ్ బ్రేక్ 10 సెకన్ల యాడ్ సైతం ఐసీసీకి కోట్లలో ఆదాయం సమకూరుస్తుంది. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో భారత్, పాకిస్తాన్ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ లైవ్ ఇస్తారు. రాత్రి 7 గంటలకు ఈ ఉత్కంఠభరిత పోరు ప్రారంభం కానుంది.

## నమీబియాతో మ్యాచ్ నుంచి అభిషేక్ ఔట్




టీమిండియా తన నెక్ట్స్ మ్యాచ్‌ను నమీబియాతో ఆడనుంది. ఇప్పటికే అమెరికాపై విజయం సాధించిన భారత జట్టు.. మరో విజయంపై కన్నేసింది. అయితే, భారత జట్టు ఓపెనర్ అభిషేక్ శర్మ రెండో మ్యాచ్ ఆడడంపై అనుమానాలు వస్తున్నాయి. అందుకు గల కారణం ఓసారి చూద్దాం.. టీ20 ప్రపంచకప్ 2026 సందడి గ్రాండ్ గా మొదలైంది. అయితే, గాయాలతో చాలా జట్లు ఇబ్బంది పడుతున్నాయి. ఆస్ట్రేలియా జట్టు ఎక్కువగా ఇబ్బంది పడింది. మరోవైపు టీమిండియా కూడా ఈ గాయాలా ఎఫెక్ట్ ను ఎదుర్కొంటుంది. ఇప్పటికే వాషింగ్టన్ సుందర్, తిలక వర్మ ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. బుమ్రా కూడా అనారోగ్యంతో ఇబ్బంది పడ్డాడు. తాజాగా ఈ లిస్ట్ లో టీమిండియా డేంజరస్ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా చేరినట్లు తెలుస్తోంది. అందుకు గల కారణం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. అయితే, అభిషేక్ శర్మ అనారోగ్యం టీమిండియాకు ఇబ్బందిగానే ఉండొచ్చు. అమెరికా జట్టు బ్యాటింగ్ చేసే సమయంలో ఈ యంగ్ డైనమేట్ మైదానంలోకి దిగలేదు. అభిషేక్ స్థానంలో శాంసన్ ఫీల్డింగ్ చేస్తూ కనిపించాడు. అంతకుముందు అభిషేక్ తొలి బంతికే డకౌట్ అయిన సంగతి తెలిసిందే. అయితే, టీమిండియా తదుపరి మ్యాచ్ గురువారం ఢిల్లీలో నమీబియాతో జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆదివారం సాయంత్రం తన నివాసంలో జట్టుకు విందు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# నమీబియాపై 7 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్ విజయం

టీ20 వరల్డ్?కప్?లో నెదర్లాండ్స్? బోణీ కొట్టింది. దిల్లీ వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్?లో 7 వికెట్ల తేడాతో నెగ్గింది. నమీబియా నిర్దేశించిన 157 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ 3 వికెట్లు కోల్పోయి 18 ఓవర్లలోనే ఛేదించింది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో బాస్ డి లీడే (72 పరుగులు, 48 బంతుల్లో) హాఫ్ సెంచరీతో అదరగొట్టగా, కొలిన్ (32 పరుగులు), మైకెల్ లెవిట్ (28 పరుగులు) రాణించారు. నమీబియా బౌలర్లలో బెర్నార్డ్, రుబెన్, జాన్ నికొల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఆల్?రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన నెదర్లాండ్ ప్లేయర్ బాస్ డి లీడేకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ' అవార్డు దక్కింది.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 156 పరుగులు చేసింది. జాన్ నికొల్ (42 పరుగులు) టాప్ స్కోరర్. జాన్ ఫ్రైలింక్ (30 పరుగులు), జేజే స్మిత్ (22 పరుగులు) రాణించారు. కెప్టెన్ ఎరాస్మస్ (18 పరుగులు, 9 బంతుల్లో) వేగంగా ఆడే క్రమంలో ఔటయ్యాడు. మిగిలిన బ్యాటర్లు స్టీన్?కాంప్ (6 పరుగులు), జేన్ గ్రీన్ (9 పరుగులు), రుబెన్ (9 పరుగులు), లీచర్ (6 పరుగులు), విల్లెమ్ (4 పరుగులు) విఫలమయ్యారు. నెదర్లాండ్స్ బౌలర్లలో వాన్ బీక్, బాస్ డి లీడ్ చెరో 2, క్లాసిన్, ఆర్యన్ దత్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. టీ20 వరల్డ్?కప్?లో నెదర్లాండ్స్?కు ఇది 11వ విజయం. అసోసియేటెడ్ (టెస్టు హోదా లేని జట్లు) జట్లలో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా నెదర్లాండ్స్ అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. ఈ లిస్ట్?లో నెదర్లాండ్స్? తర్వాత స్థానంలో స్కాట్లాండ్ ఉంది. ఆ జట్టు 8 విజయాలతో రెండో ప్లేస్?లో కొనసాగుతోంది.కాగా, ఈ ప్రపంచకప్ టోర్నమెంట్?లో నెదర్లాండ్స్ తొలి మ్యాచ్?లో విజయం అంచల దాకా వెళ్లింది. కొలంబో వేదికగా ఈ నెల 07న పాకిస్థాన్? ఢీ కొట్టిన నెదర్లాండ్స్? దాదాపు ఆ జట్టును ఓడించినంత పని చేసింది. ఆ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 19.5 ఓవర్లలో 147 ఆలౌట్ అయ్యింది. అయితే అనంతరం రెండో ఇన్నింగ్స్?లో మంచి బౌలింగ్?తో పాకిస్థాన్?ను నిలువరించింది. 24 బంతుల్లో 34 పరుగులు చేయాల్సిన దశలో సులువుగా పాక్ విజయం సాధిస్తుందని భావించారు. కానీ 17వ ఓవర్లో 1 పరుగే ఇచ్చి 1 వికెట్ తీశాడు లోగన్. దీంతో సమీకరణం 18 బంతుల్లో 33 పరుగులుగా మారింది. 18వ ఓవర్లోనూ 4 పరుగులే రావడంతో చివరి రెండు ఓవర్లలో పాక్? విజయానికి 29 పరుగులు అవసరం అయ్యాయి. దీంతో నెదర్లాండ్స్ సంచలనం చేయడం పక్కా అని భావించారు. కానీ, 19వ ఓవర్లో ఫహీమ్ అష్రఫ్ 3 సిక్స్?లు, ఒక ఫోర్?తో 24 పరుగులు బాది మ్యాచ్?ను తమవైపునకు తిప్పుకున్నాడు. ఆఖరి ఓవర్లో తొలి బంతికి సింగిల్, మూడో బంతికి ఫోర్ రావడంతో పాక్ నెగ్గింది. అలా గెలుపు అంచులదాకా వెళ్లిన నెదర్లాండ్స్ తృటిలో మిస్ చేసుకుంది.




# రోహిత్, కోహ్లీలకు భారీ షాక్ ఇచ్చిన బీసీసీఐ

భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-26 సీజన్‌కు (అక్టోబర్ 1, 2025 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు) సంబంధించి టీమిండియా సీనియర్ పురుషులు, మహిళా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టులను సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈసారి బోర్డు తన కాంట్రాక్ట్ విధానంలో అనూహ్య మార్పులు చేస్తూ సీనియర్ ఆటగాళ్లకు షాక్ ఇచ్చింది. ఈ ఏడాది బీసీసీఐ తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం 'గ్రేడ్ ఏం' ) కేటగిరీని పూర్తిగా తొలగించడం. గత సీజన్ వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలు ఈ టాప్ గ్రేడ్‌లో ఉండేవారు. అయితే, తాజా జాబితాలో దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను గ్రేడ్-బి కి తగ్గించారు. కారణం ఇదే: రోహిత్, కోహ్లీలు ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి, ప్రస్తుతం కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. మూడు ఫార్మాట్లలో ఆడే ప్లేయర్లకు మాత్రమే అత్యున్నత గ్రేడ్ ఇవ్వాలనే నిబంధనతో ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాంట్రాక్టుల్లో గ్రేడ్-ఏ అత్యున్నత కేటగిరీగా ఉంది. ఇందులో కేవలం ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే చోటు దక్కింది. టెస్టులు మరియు వన్డేలకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టిన గిల్, గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందాడు. జస్ప్రీత్ బుమ్రా: స్టార్ పేసర్ బుమ్రా తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. రవీంద్ర జడేజా: సీనియర్ ఆల్‌రౌండర్ జడేజా కూడా గ్రేడ్-ఏలోనే కొనసాగుతున్నారు.


గ్రేడ్ల వారీగా ఆటగాళ్ల జాబితా:

గ్రేడ్-బి: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, శ్రేయస్ అయ్యర్.

గ్రేడ్-సి: తెలుగు ఆటగాళ్లు తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డితో పాటు అక్షర్ పటేల్, సంజు శాంసన్, రింకూ సింగ్, శివమ్ దూబే, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మ వంటి 16 మందికి చోటు దక్కింది.

వెటరన్ పేసర్ మహ్మద్ షమీకి ఈసారి వార్షిక కాంట్రాక్టులో చోటు దక్కలేదు. మహిళా విభాగంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ గ్రేడ్-ఏలో కొనసాగగా, అద్భుత ప్రదర్శన చేసిన జెమీమా రోడ్రిగ్స్ గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందింది. గతేడాది 34 మందికి కాంట్రాక్టులు ఉండగా, ఈసారి ఆ సంఖ్యను 30 మందికి తగ్గించింది.

# కెనడాపై దక్షిణాఫ్రికా విజయం




టీ20 ప్రపంచకప్‌లో భాగంగా కెనడాతో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా 7 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 214 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 156 పరుగులకే పరిమితమైంది. నవ్‌నీత్ దలివాల్ (64 పరుగులు), హర్ష్ థాకెర్ (33 పరుగులు) చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో ఎంగ్డి 4 వికెట్లు పడగొట్టాడు. రబాడా, మార్కో యాన్సన్, బాష్ తలో వికెట్ తీశారు.భారీ ఛేదనలో కెనడాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఇన్నింగ్స్ తొలి బంతికే దిల్ప్రీత్ బజ్వా (0) డకౌట్ అయ్యాడు. ఆ తర్వాత మూడో ఓవర్ మూడో బంతికి మరో ఓపెనర్ యువరాజ్ సమ్రా (12 పరుగులు) కూడా పెవిలియన్?కు చేరిపోయాడు. ఓపెనర్లిద్దరినీ ఎంగ్డి ఔట్ చేశాడు. వన్? డౌన్?లో వచ్చిన నికోలస్ కిర్టన్ (4 పరుగులు), తర్వాత శ్రేయస్ మొవ్వ (9 పరుగులు) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. కిర్టన్?ను ఎంగ్డీ ఔట్ చేయగా, మొవ్వను రబాడా పెవిలియన్ చేర్చాడు.

దీంతో కెనడా 45 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో కెనడా పోటీ అయినా ఇస్తుందా? అన్న సందేహాలు వచ్చాయి. కానీ, ఆ జట్టు బ్యాటర్లు ధలివాల్, హర్ష్ గొప్పగా పోరాడారు. ఈ ఇద్దరూ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ స్కోర్ బోర్డును ముందుకు నడిపించారు. ఐదో వికెట్?కు 69 పరుగులు జోడించారు. ఈ క్రమంలోనే ధలివాల్ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఇక చివర్లో సౌతాఫ్రికా బౌలర్లు విజృంభించడంతో మళ్లీ కెనడా వికెట్లు కోల్పోయింది. అయినప్పటికీ ఓవర్లన్నీ ఆడి ఆలౌట్? కాకుండా 156 పరుగులు చేసింది. అంతకు ముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్? చేసిన సౌతాఫ్రికా భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ మార్‌క్రమ్ (59 పరుగులు, 32 బంతుల్లో) మెరుపు ఇన్నింగ్స్?తో రెచ్చిపోగా, మరోవైపు క్వింటన్ డికాక్ (25 పరుగులు) నెమ్మదిగా ఆడుతూ వికెట్ పడకుండా చూశాడు. దీంతో పవర్‌ప్లేలోనే సౌతాఫ్రికా వికెట్ నష్టపోకుండా 65 పరుగులు చేసింది.తర్వాత డికాక్‌ను స్పిన్నర్ దిల్‌ప్రీత్ ఔట్ చేసి కెనడాకు తొలి బ్రేక్ ఇచ్చాడు. డికాక్ ఔటైనా జోరు తగ్గని మార్‌క్రమ్ 28 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఫలితంగా సఫారీ జట్టు 10 ఓవర్లకే 100 పరుగుల మార్కు దాటేసింది. వన్? డౌన్?లో వచ్చిన ర్యాన్ రికిల్?టన్ (33 పరుగులు) కూడా రాణించడంతో సఫారీ జట్టు 11 ఓవర్లు ముగిసేసరికి 126/1తో నిలిచింది.ఆ తర్వాత స్పిన్నర్ అన్ష్ పటేల్ స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు పడగొట్టి సౌతాఫ్రికాను గట్టి దెబ్బతీశాడు. ముందు మార్‌క్రమ్, ఆ తర్వాత రికిల్‌టన్, బ్రెవిస్ (6 పరుగ్ను)ను పెవిలియన్ చేర్చాడు. కానీ ఆ తర్వాత వచ్చిన మిల్లర్ (39 పరుగులు, 23 బంతుల్లో), స్టబ్స్ (34 పరుగులు) విధ్వంసం సృష్టించడంతో సౌతాఫ్రికా 213 పరుగులు భారీ స్కోర్ సాధించింది. కాగా, ఆ జట్టుకు చివరి 37 బంతుల్లో 75 పరుగులు వచ్చాయి.

**సౌతాఫ్రికా తుది జట్టు** ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), ర్యాన్ రికెల్టన్, డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్, మార్కో యాన్సెన్, కార్బిన్ బాష్, కగిసో రబాడ, కేశవ్ మహారాజ్, లుంగి ఎంగ్డి

**కెనడా తుది జట్టు** యువరాజ్ సమ్రా, దిల్‌ప్రీత్ బజ్వా (కెప్టెన్), నవనీత్ ధలివాల్, నికోలస్ కిర్టన్, శ్రేయాస్ మొవ్వ (కెప్టెన్), హర్ష్ ఠాకర్, సాద్ బిన్ జాఫర్, జస్కరన్ సింగ్, డిలోన్ హేలిగర్, కలీం సనా, అన్ష్ పటేల్

# విశ్వంభరకు ప్రత్యేకంగా టైటిల్ కార్డ్స్




మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట కాంబినేషన్‌లో రాబోతున్న సోషియో`ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టైటిల్ కార్డ్స్ విషయంలో దర్శకుడు వశిష్ట తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన 'లియో' సినిమా తర్వాత యానిమేటెడ్ టైటిల్ కార్డ్స్ వేయడం అనేది ఒక ట్రెండ్‌గా మారిపోయిందన్న సంగతి తెలిసిందే, అయితే తన సినిమా కోసం ఆ రొటీన్ ఫార్ములాను ఫాలో అవ్వడం తమకు ఇష్టం లేదని వశిష్ట క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ ట్రెండ్‌ను బ్రేక్ చేస్తూ 'విశ్వంభర' కాన్సెప్ట్‌ను ప్రతిబింబించేలా ఏకంగా ఎనిమిది రకాల ప్రత్యేకమైన మెగాస్టార్ టైటిల్ కార్డ్ డిజైన్స్‌ను చిత్ర బృందం రూపొందించినట్లు తెలుస్తుంది. పంచభూతాల నేపథ్యంలో సాగే ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ప్రతి టైటిల్ కార్డ్ ఒక ప్రత్యేకమైన ఎలిమెంట్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయబోతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో, చిరంజీవి ఇమేజ్‌ను మరో లెవల్‌లో చూపిస్తూ ఈ కార్డ్స్ డిజైన్ చేయబడ్డాయి. కేవలం టైటిల్ కార్డ్స్ కోసమే దర్శకుడు ఇంతటి కసరత్తు చేశారంటే, వెండితెరపై సినిమా ఏ స్థాయి విజువల్ వండర్‌గా ఉండబోతుం దోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనాలు సృంష్టించడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అందుకే మా సినిమాకు 'ఏ' సర్టిఫికెట్




ప్రేమికుల రోజు సందర్భంగా ఈ నెల 14న విడుదల కానున్న చిత్రాల్లో 'కపుల్ ఫ్రెండ్లీ' ఒకటి. సంతోశ్ శోభన్, మానస వారణాసి జంటగా అశ్విన్ చంద్రశేఖర్ తెరకెక్కించారు. టైటిల్ విషయంలో సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిందని నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని తెలిపారు. మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. "కపుల్ ఫ్రెండ్లీ.. అసభ్యకరంగా అనిపిస్తోందని చెప్పిన సెన్సార్ బోర్డు సినిమా పేరును మార్చమని సూచించింది. 'ఫ్రెండ్లీ కపుల్' పేరు పెట్టమని సలహా ఇచ్చింది. ఒకవేళ మార్చకపోతే 'ఏ' సర్టిఫికెట్ ఇస్తామని చెప్పింది. 'కపుల్ ఫ్రెండ్లీ' టైటిల్ ఇప్పటికే ప్రేక్షకులకు చేరువైంది. విడుదల తేదీ సమీపిస్తుండగా ఇప్పుడు పేరు మార్చడం సరికాదని అనిపించింది. అందుకే టైటిల్‌ను ఛేంజ్ చేయకుండా 'ఏ' సర్టిఫికెట్ తీసుకున్నాం. అంతమాత్రాన ఈ సినిమాలో అసభ్యత ఉందని అనుకుంటే పొరపాటే. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ ఇది. ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉంటాయి. కేవలం టైటిల్‌ని బట్టి సినిమాని తప్పుగా అర్థం చేసుకోవడం కరెక్ట్ కాదు" అని ధీరజ్ వివరించారు. క్లిష్టమైన టైటిల్ ఎందుకు పెట్టాల్సి వచ్చిందన్న ప్రశ్నపై సంతోశ్ శోభన్ స్పందించారు. "ఈ టైటిల్ ప్రేక్షకులకు రీచ్ అవుతుందా, లేదా? అని తొలుత నేనూ సందేహించా. కానీ, టీమ్‌కు నమ్మకం ఉంది. వారి వివరణతో నేను రిలాక్స్ అయ్యా. సినిమా ప్రారంభంలోనే టైటిల్‌కు జస్టిఫికేషన్ ఉంటుంది" అని అన్నారు.

# యాడ్ షూట్‌పై స్పందించిన అల్లు అర్జున్ టీమ్

అల్లు అర్జున్‌లాంటి హీరోతో యాడ్ షూటింగ్ చేయాలంటే పలు నిబంధనలు ఉంటాయంటూ బ్రాండ్ స్ట్రాటజర్ కావేరీ బారువా చేసిన వ్యాఖ్యలపై నటుడి టీమ్ స్పందించింది. అందులో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఇలాంటి అవాస్తవ ప్రచారాన్ని నమ్మొద్దని కోరింది. అల్లు అర్జున్ ఎప్పుడూ హుందాగా, గౌరవప్రదంగా ఉంటారని తెలిపింది. ఈ నిరాధార ఆరోపణలపై దావా వేసే చర్యలకు తమ న్యాయ బృందం ఇప్పటికే ఉపక్రమించినట్లు తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ నోట్ విడుదల చేసింది. ఇంతకీ కావేరి బారువా ఏమన్నారంటే.. తాజాగా ఇచ్చిన ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. "ఒక్కొక్కరికీ ఒక్కో విధమైన వ్యక్తిత్వం ఉంటుంది. అల్లు అర్జున్‌తో యాడ్ సందర్భంగా రకమైన అనుభవం నేను ఎదుర్కొన్నా. దక్షిణాది హీరోలకు పెద్ద మందీమార్బలం చాలా పెద్దగా ఉంటుంది. అల్లు అర్జున్‌ను కలిసినప్పుడు ఏం చేయాలి? ఏం చేయకూడదు 42 నిబంధనలు ఉంటాయి. ఈ విషయంలో మేనేజర్లు చాలా కఠినంగా ఉంటారు. 'హీరోకు షేక్ హ్యాండ్ ఇవ్వొద్దు. తగిన దూరం పాటించాలి. హీరో సెట్‌లో ఉండగా ఫోన్ వినియోగించకూడదు' ఇలా చెబుతారు. ఆ యాడ్ షూటింగ్ సమయంలో అల్లు అర్జున్ వస్తుండగా సెట్‌లో ఎక్కడో చివర ఫోన్ చూసుకుంటూ కూర్చొన్నా. అంతే, ఆయన బాడీగార్డ్ ఒక్క ఉదుటున నా దగ్గరకు వచ్చి, చేతిలో ఫోన్ లాగేసుకుని 'ఇక్కడ ఫోన్ అనుమతి లేదు' అన్నాడు. కానీ, అదే నా పని. బహుశా హీరో ప్రైవసీకి భంగం కలగకూడదని అలా కఠినంగా ఉండవచ్చు" అని కావేరీ బారువా అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కొచ్చైడైయాన్ నిర్మాతకు మద్రాస్ హైకోర్టు నోటీసులు

చెక్ బౌన్స్ కేసులో 'కొచ్చడైయాన' సినిమా (తెలుగులో 'విక్రమసింహ') నిర్మాతకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. యాడ్ బ్యూరో సంస్థకు నాలుగు వారాల్లో రూ.2.5కోట్లు చెల్లించాలని లేదంటే ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. రజనీకాంత్ కథానాయకుడిగా ఆయన కుమార్తె సౌందర్య దర్శకత్వంలో 2014లో వచ్చిన 3డీ మోషన్ క్యాప్చర్ మూవీ 'కొచ్చడైయాన'. దీపిక పదుకొణె కథానాయిక. ఈ సినిమా నిర్మాణ పనులకు బెంగళూరుకి చెందిన యాడ్ బ్యూరో ప్రైవేట్ లిమిటెడ్ నుంచి మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ డైరెక్టర్లలో ఒకరైన మురళీమనోహర్ రుణం తీసుకున్నారు. తిరిగి చెల్లింపుల్లో భాగంగా 2014లో మురళీమనోహర్ యాడ్ బ్యూరో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అబిర్ చంద్ నహర్‌కు రూ.5 కోట్ల చెక్ ఇచ్చారు. అది బౌన్స్ కావడంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. మొదట ఈ కేసులో మురళీ మనోహర్‌కు ట్రయిల్ కోర్టు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఆయన మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఇచ్చిన గడువులోపు యాడ్ బ్యూరో లిమిటెడ్‌కు రూ.2.5 కోట్లు చెల్లించాలని లేదంటే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆదేశించింది.

# రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు



బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు వచ్చాయి. వాట్సప్ వాయిస్ నోట్ ద్వారా ఓ దుండగుడు ఆయన్ను బెదిరించాడు. నటుడి నుంచి రూ. కోట్లు డిమాండ్ చేశాడు. ఈ విషయాన్ని ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసుల దృష్టికి రణ్‌వీర్ తీసుకెళ్లడంతో విచారణ మొదలుపెట్టినట్లు సమాచారం. బెదిరింపుల నేపథ్యంలో రణ్‌వీర్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. జుహు (ముంబయి)లోని బాలీవుడ్ డైరెక్టర్ రోహిత్ శెట్టి నివాసం వద్ద ఇటీవల కాల్పులు జరిగాయి. ఈ ఘటన చోటుచేసుకున్న పది రోజుల్లోనే రణ్‌వీర్‌కు బెదిరింపులు రావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# బాలీవుడ్‌లోకి కిరణ్ అబ్బవరం




టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో మరో భారీ అడుగు వేయబోతున్నారు. 'క' చిత్రంతో పాన్`ఇండియా స్థాయిలో తన సత్తా చాటిన కిరణ్, ఇప్పుడు బాలీవుడ్ ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా నిర్మాణంలో ఒక భారీ పాన్`ఇండియా ప్రాజెక్ట్‌కు సంతకం చేసినట్లు తెలుస్తుంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని జీ స్టూడియోస్ అధినేత ఉమేష్ బన్సాల్‌తో కలిసి ప్రేరణ అరోరా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా, కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ సాంస్కృతికమరియు పురాణాల నేపథ్యంలో సాగే ఒక అద్భుతమైన మైథాలజీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమా కోసం మేకర్స్ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారు. గ్రాండ్ విజువల్స్ మరియు హై టెక్నికల్ వాల్యూస్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ`ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సెప్టెంబర్ నెల నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని చిత్ర బృ ందం నిర్ణయించినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం బాలీవుడ్ లేదా టాలీవుడ్‌కు చెందిన ఒక అగ్ర నటిని హీరోయిన్‌గా ఎంపిక చేసే ప్రక్రియలో చిత్ర యూనిట్ ఉంది. భక్తి, భావోద్వేగాలు, డ్రామా మరియు హై`వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌ల కలయికతో ఈ కథ ఉండబోతోందని, ప్రేక్షకులకు ఇది ఒక సరికొత్త దృశ్యకావ్యాన్ని అందిస్తుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సినిమా టైటిల్, దర్శకుడు మరియు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. 'క' సినిమా విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కిరణ్ అబ్బవరం, ఈ గ్లోబల్ ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద తనదైన ముద్ర వేయాలని సిద్ధమవుతున్నారు.




# వారణాసిలో ప్రియాంక పాత్ర

### రాజమౌళి సినిమాలంటే ఇష్టమన్న నిక్

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా నటిస్తోన్న చిత్రం 'వారణాసి'లో ప్రియాంక చోప్రా.. మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రియాంక ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై ఆమె భర్త నిక్ జోనస్ మొదటిసారి స్పందించారు. ఈ సినిమా గురించి ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. తను 14 నెలల నుంచి ఓ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంది. 'ఆరఆరఆర' లాంటి గొప్ప చిత్రాన్ని రూపొందించిన రాజమౌళి దీన్ని రూపొందిస్తున్నారు. ఆయన నుంచి వస్తోన్న మరో భారీ చిత్రమిది. అద్భుతంగా ఉండనుందని నమ్ముతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిక్ భారతీయ చిత్రాల గురించి మాట్లాడారు. తనకు ఇండియన్ సినిమాలు అంటే ఎంతో ఇష్టమన్నారు. గొప్ప చిత్రాలు ఉన్నాయని కొనియాడారు. భారతీయ సంగీతమన్నా అభిమానమన్నారు. భారత్‌లో ఉమ్మడి కుటుంబవ్యవస్థ ఉందని అది తనకు చాలా ఇష్టమన్నారు. ఏదైనా వేడుక జరిగినప్పుడు అందరూ కలిసి సరదాగా ఉంటారని తెలిపారు.



# జోర్డాన్‌లో డ్రాగన్ యాక్షన్ సీన్స్ షూటింగ్

టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్`డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన' సినిమాపై అభిమానుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జోర్డాన్‌లో జరుగుతోంది. అక్కడ ఎన్టీఆర్‌పై అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ యాక్షన్ ఎపిసోడ్ పూర్తయిన వెంటనే ఓ స్పెషల్ సాంగ్‌ను షూట్ చేయనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆ పాటలో ఎన్టీఆర్ స్టెప్స్‌తో పాటు హీరోయిన్ రుక్మిణీ వసంత్ గ్లామర్ ప్రధాన ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ప్రశాంత్ నీల్ కు తగ్గట్టుగా ఈ సాంగ్‌ను కూడా గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలిచే అవకాశముంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా నిలవాలని ప్రశాంత్ నీల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడని సమాచారం. అందుకే స్క్రిప్ట్ దశలోనే ఆయన చాలా సమయం కేటాయించాడట. కథ, స్క్రీన్‌ప్లే, యాక్షన్ బ్లాక్స్ అన్నింటినీ అత్యంత జాగ్రత్తగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన సంగీతం ఇప్పటికే ప్రశాంత్ నీల్ సినిమాలకు భారీ ప్లస్ పాయింట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించనుండటం మరో ప్రత్యేకత. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న 'డ్రాగన' సినిమాను ఈ ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154